మీ సమస్యను

మీడియాకు చెప్పాలని ఉందా?

M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com

సంప్రదించండి



# మనం

జనంకోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి

ఉత్తరాంధ్ర జిల్లాలు

06 శుక్రవారం ఫిబవరి 2026 పేజీలు:8


# మానవత్వం మరిచిన ఉపాధ్యాయుడు..

**చిన్నారుల పట్ల లైంగిక వేధింపులు!?**

**దేహ శుద్ధి చేసిన తల్లిదండ్రులు!??**

**తల్లిదండ్రులకు బెదిరించిన ఉపాధ్యాయుని భార్య!??**

**ఉపాధ్యాయుని పై చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన!!**



**అనకాపల్లి జిల్లా/ చీడికాడ. మనం బ్యూరో ఫిబ్రవరి 5 :** విద్యాబుద్ధులు నేర్పించి చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుడు చిన్నారుల పట్ల అనైతికంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు గురిచేసి సభ్య సమాజం తలదించుకునే లా చేసిన సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా అయినాడ పంచాయతీలోని రాయపాలెం ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. ఈ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 13 మంది బాలురు, 12 మంది బాలికలు విద్యాభ్యాసం చేస్తున్నారు. పాఠశాలలో పి సుబ్రహ్మణ్యం అనే ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఉపాధ్యాయుడు నిత్యం మద్యం సేవించి విధులకు హాజరు



కావడమే కాకుండా. విద్యార్థులచే మద్యం సీసాలు జీలుగు కళ్ళు పాఠశాలకు తెప్పించుకొని పాఠశాలల్లోనే మద్యం సేవించే వాడని విద్యార్థులు బహిరంగంగా చెబుతున్నారు. మద్యం సేవించిన అనంతరం పదేళ్ల లోపు వయసు గల బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. గతంలో ఒంటరిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రతిబాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని తల్లిదండ్రులకు చెబితే కొడతానని బెదిరించేవాడని క్రికెట్‌బ్యాట్‌తో ఇరువురు చిన్నారులను వీపుపై కొట్టిన సంఘటనలు కూడా ఉన్నాయని విద్యార్థులు చెబుతున్నారు. ఇటీవల మరో మహిళా ఉపాధ్యాయుని పాఠశాలకు రావడంతో కొంత వేధింపులు తగ్గాయని మహిళా ఉపాధ్యాయుని ఉంటే విద్యార్థులు పూర్తి స్థాయిలో పాఠశాలకు హాజరయ్యే వారిని, ఆమె సెలవు పెడితే విద్యార్థులు పాఠశాలకు వెళ్లేవారు కాదని గ్రామస్తులు చెబుతున్నారు. ఉపాధ్యాయుడు సుబ్రమణ్యం బాలికల పట్ల అసభ్యకరంగా ఒళ్ళు జుగుస్పరంగా వ్యవహరించే విధంగా ప్రవర్తించేవాడని, పత్రికల్లో రాయలేని విధంగా విద్యార్థుల పట్ల వ్యవహరించారని చిన్నారులు విలేకరుల ముందు కన్నీటి పర్వతంతో వివరించారు. అయితే ఈ నెల నాలుగో తేదీన ఓ చిన్నారి పట్ల అసభ్యకరంగా వ్యవహరించడంతో ఆ చిన్నారి వారి తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారి తల్లి

2 లో

# కళింగ కోమట్లను త్వరగా ఓబీసీలో చేర్చండి

## ఢిల్లీ లో కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం అందించిన : చైర్మన్



**టెక్కలి జనవరి 05 మనం న్యూస్ :** కేంద్ర మంత్రి కార్యాలయంలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని గురువారం ఉదయం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు కలిసారు. ఈ సందర్భంగా " ఓబీసీ " విషయమై త్వరిత గతిన కళింగ కోమటి కులంతో పాటు ఎన్ సిబిసి కమీషన్ రికమండేషన్ చేసిన ఆంధ్రప్రదేశ్‌కి సంభందించిన కులాలును చేర్పించే విధంగా ప్రభుత్వాన్ని సంప్రదించి చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. మరల సోషల్ జస్టిస్ మంత్రికి అన్ని కులాలు వారితో కలిసే ఏర్పాటు చేయాలని కోరారు. సాను కూలంగా స్పందించిన మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ విషయమై రెండు సార్లు ప్రధాన మంత్రి గారితో చర్చించటం జరిగిందని ఆ ఫైల్ ఇప్పుడు ప్రధాన మంత్రి వద్దనే వుందని వారి పరిశీలనలోనే వుందని ఓబీసీ వచ్చేవరకు నా వంతు కృషి చేస్తూనే ఉంటానని చైర్మన్ తో అన్నారు.

# సీజ్ చేసిన వాహనాలను నిబంధనలు మేరకు డిస్పోజ్ చేయాలి

## -విజయనగరం ఎస్పీ ఎ.ఆర్.దామోదర్





**విజయనగరం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 5:** విజయనగరం రూరల్ పోలీసు స్టేషన్ను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఆకస్మికంగా సందర్శించి, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. వివిధ కేసుల్లో సీజ్ చేసి, పోలీసు స్టేషను ప్రాంగణంలో పార్కింగు చేసిన వాహనాలను నూతన చట్టాల్లోని నిబంధనలు మేరకు డిస్పోజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం, పోలీసు స్టేషనులో పని చేసే పోలీసు సిబ్బందితో మమేకమై, వారి వివరాలను, సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసు కొన్నారు.పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులు, వృద్ధులు, మహిళలు పట్ల అప్యాయంగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులపట్ల సామరస్యంగాను, నేరస్థులు పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసు సిబ్బందిని, అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషను వరిసరాలు ఆహ్లాద కరంగా, మరింత సుందరంగా తీర్చిదిద్దాలని, స్టేషను పరిస రాలను, ప్రాంగణంను ఎప్పుడు పరిశుభ్రంగా

8లో

# ఐ ఎఫ్ ఆర్ పై క్షేత్ర స్థాయిలో చైర్మన్, మెట్రోపాలిటన్ కమిషనర్ సమీక్ష



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 5:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 18 & 19 వ తేదీలలో విశాఖలో జరుగుతున్న (ఐ ఎఫ్ ఆర్) అంతర్జాతీయ యుద్ధ నౌకల విన్యాసముల సందర్భంగా విఎంఆర్డిఏ నిర్వహిస్తున్న ప్రముఖ పర్యాటక ప్రదేశాల్లో చేపడుతున్న మరమ్మత్తు పనులను, పచ్చదనం పెంపునకు సంబంధించిన పనులను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని విఎంఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ ఆదేశించారు. వివిధ పర్యాటక ప్రాంతాల్లో ప్రగతిని క్షేత్ర స్థాయిలో చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ ఐఏఎస్‌లు కలిసి సంయుక్తంగా పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖలో జరిగే అంతర్జాతీయ యుద్ధ నౌకల విన్యాసాల సమీక్ష ను విజయవంతం చేసేలా పలు సూచనలు చేశారని

8లో

# మనమిత్ర ద్వారా పోలీసు సేవలు మరింత సులభతరం

## ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 05 :** డిజిటల్ పాలనలో భాగంగా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, వేగవంతంగా పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) సేవలను ప్రజలు విస్తృతంగా

8లో

# 50 వేల అమ్మకాల మైలురాయితో ఏడాది పూర్తి చేసుకున్న స్కోడా కైలాక్




**విశాఖపట్నం మనం న్యూస్ :** స్కోడా ఆటో ఇండియా 2025లో అత్యంత విజయవంతమైన విక్రయాలను నమోదు చేసి, కొత్త స్కోడా కైలాక్‌ను ప్రవేశపెట్టిన తర్వాత, తన పెరుగుతున్న ప్రొడక్ట్ పోర్ట్‌ఫోలియాతో అదే జోరును కొనసాగిస్తోంది. తన అత్యధికంగా అమ్ముడవుతున్న కారు, కైలాక్ వేరియంట్‌ను విస్తరించడం ద్వారా మరియు కస్టమర్లకు మరిన్ని వేరియంట్లు, మెరుగైన ఎంపిక మరియు అధిక విలువను అందించడం ద్వారా, భారతీయ రోడ్లపై యూరోపియన్ టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే తన వ్యూహాన్ని ఈ బ్రాండ్ మరింత ముందుకు తీసుకెళ్లింది. భారతదేశంలో స్కోడా ఆటో వృద్ధి పథంలో కైలాక్ ఒక బలమైన మూలస్తంభంగా నిలిచింది. లాంచ్ అయినప్పటి నుండి 50,000 యూనిట్లకు పైగా విక్రయించబడటంతో, స్కోడా ఆటో ఇండియా దేశంలో 25వ సంవత్సరంలో ఉన్న తరుణంలో, ఆ బ్రాండ్ సాధించిన అత్యుత్తమ విక్రయాల ప్రదర్శనలో కైలాక్ ప్రధాన పాత్ర పోషించింది. కైలాక్ అందించే భద్రత, డ్రైవింగ్ డైనమిక్స్, టెక్నాలజీ మరియు విలువ కలయిక కస్టమర్లను బలంగా ఆకట్టుకుంది, తద్వారా సబ్ 4 ఎం ఎస్ యూ వీ సెగ్మెంట్‌లో ఇది ఒక కీలకమైన పోటీదారుగా స్థిరపడిందని.స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు.

# కల్లివానిపాలెంలో కంపు కంపు..!

## -మురుగునీటితో నిండిన కాలువలు



ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 5 : భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ పరిధిలోని కల్లివానిపాలెం గ్రామంలో మురుగు నీరు ఇళ్ల చుట్టూ నిల్వ ఉండటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువలు మూసుకుపోవడం వల్ల పిల్లలు, పెద్దలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన పిల్లి కొండమ్మ, బోర నర్సింగ్, పిల్లి తోటమ్మ, బోర నాగ, బోర చిన్న, పిల్లి పైడిరెడ్డి, బోర యర్రయ్య, ఉప్పాడ రమణ, పిల్లి కనకమ్మ ఇళ్ల చుట్టూ మురుగు నీరు నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాపించి దోమలు పెరుగుతున్నాయని తెలిపారు. చిలుకూరి లేఅవుట్ యాజమాన్యం మురుగు నీరు బయటకు వెళ్లకుండా అడ్డుకోవడమే సమస్యకు ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు.సమస్యను పంచాయతీ దృష్టికి తీసుకెళ్లడంతో ఏడాది క్రితమే పైపులు తీసుకొచ్చినా ఇప్పటికీ పనులు పూర్తి కాలేదని గ్రామస్తులు తెలిపారు. కొంతకాలం చిన్న మోటార్ సహాయంతో నీటిని తొలగించేవారని, ప్రస్తుతం అది కూడా నిలిచిపోయిందని చెప్పారు.తక్షణమే అధికారులు స్పందించి కాలువలను శుభ్రం చేసి మురుగు నీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# ఉపాధి హామీ పథకానికి నిధులు కేంద్రమే భరించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు



**గొలుగొండ ఫిబ్రవరి 5మనం న్యూస్ :** గొలుగొండ మండలం తాసిల్దార్ కార్యలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఉపాధి హామీ పథకం కేంద్ర నిదులు కేంద్ర ప్రభుత్వం భరించాలి,200 రోజుల పని కల్పించాలి,రోజుకు 600 కూలీ ఇవ్వాలని నినాదాలు చేసారు.సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు పట్టిన అన్నం పెట్టే ఉపాధి పథకాన్ని వేరు చేయడానికి బిజెపి పూనుకుంది. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగి ంచడానికి సమాజం అంగీకరించదన్నారు. పేర్లు మార్చినంత మాత్రాన పేదల బ్రతుకులు మారవున్నారు, కోట్లాది రూపాయలు కార్పొరేట్లకు రాయితీ లిచ్చి, రుణాల రద్దు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే ఉపాధి పథకానికి సంవత్సరానికి లక్ష కోట్ల రూపాయలు కేటాయిం చడానికి బెంబేలెత్తిపోతుందన్నారు. కావున ఉపాధి పథకాన్ని కాపాడుకోవడానికి పేద ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకలు సాపిరెడ్డి నారాయణ ముర్తి,వి. కన్నబాబు, లక్షణ్‌రావు ,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం మరిచిన ఉపాధ్యాయుడు..

(మొదటిపేజీ తరువాయి)

వచ్చి ఉపాధ్యాయుడిని కొట్టిన సంఘటన లేకపోలేదు. దీంతో విషయం కాస్త బయటకు పొక్కడంతో గురువారం విలేకరుల బృందం పాఠశాలకు చేరింది. ఆ సమయంలో ఉపాధ్యాయుడు మీటింగ్ ఉందంటూ సెలవు చీటీ రాసి పాఠశాల నుండి పాడేరు వెళ్లిపోయారు. అయితే గిరిజన చిన్నారుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఉపాధ్యాయుడు తీరుపై గ్రామస్తులు వద్ద వివరాలు తీసుకున్న విలేకరులు పాడేరు డీఈఓ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. ఇదే విషయమై ఏటిడబ్ల్యు అఖిల కు ఫోను చేయగా ఆ పాఠశాలల పర్యవేక్షణ ఎంఈఓ లు చూస్తారని తెలపడంతో. ఎంఈఓ 2 సరస్వతి దేవికి 2.22 కు మనం అనకాపల్లి బ్యూరో ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేసి విషయం చెబుతుంటే కట్ చేశారు. మరల 3.04 కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయలేదు. ఇక గత్యంతరం లేక వివరణ కోసం గతంలో పాడేరు ఎంఈఓ గా విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన మాజీ ఎంఈఓ కు మనం బ్యూరో ఫోన్ చేయగా ఆయన ఇచ్చిన నెంబర్ ప్రకారం ఎంఈఓ 1 పి సువర్ణ రాజు 9491788146 కు ఫోను చేయగా ఆయన స్పందించి విషయం తెలిసిందని పాఠశాలకు వచ్చి విచారణ చేశామని. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టిలో పెడతామని. ప్రస్తుతానికి ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పై వేరే పాఠశాలకు పంపిస్తు న్నామని. కలెక్టర్ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే వాస్తవంగా దైవం అనంతరం గురువుతో పోల్చే ఉపాధ్యా యుని వృత్తిలో ఉంటూ పదేళ్ల లోపు చిన్నారుల పట్ల అసభ్యకరంగా జుగుప్సరంగా ప్రవర్తించిన సుబ్రహ్మణ్యం పై ఫోక్సుకేసు నమోదు చేసి ఉద్యోగం నుండి తొలగిం చాలంటూ అయినాడ పంచాయతీ సర్పంచ్ భర్త ఈశ్వరరావుతో పాటు పలువురు నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల వద్ద తల్లితండ్రులు ధర్నా నిర్వ హించారు. అయితే ఈ విషయాన్ని సర్పంచ్ భర్త ఈశ్వరరావు పాడేరు ఎమ్మెల్యేకు ఫోన్లో వివరించగా ఆయన పూర్తి వివరాలు తెలుసుకొని ధర్నా చేస్తున్న ఫోటోలు పంపించమని కోరినట్లు ఈశ్వరరావు తెలిపారు. ఒక గిరిజన ఉపాధ్యా యుడై ఉండి గిరిజన బాలికల పట్ల అసభ్య కరంగా లైంగికంగా వేదనపులకు పాల్పడడం పై సభ్య సమాజం తలదించుకునే పరిస్థితి నెలకొందని. సుబ్ర హ్మణ్యం పై కఠిన చర్యలు తీసుకొని ఉద్యోగం నుండి తొలగించాలని లేకుంటే అయినాడ పంచాయతీ ప్రజలతో కలిసి పాడేరు ఐటిడిఏ వద్ద ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఈశ్వరరావు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# రైతు అభివృద్ధికి మట్టి పరీక్షలు కీలకం - ప్రకృతి వ్యవసాయానికి దోహదం

## -వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు




**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 5 మనం ప్రతినిధి :** ప్రకృతి వ్యవసాయానికి మట్టి పరీక్షలు ఎంతగానో దోహద పడతాయని దీని ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించే అవ కాశం ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి దాసరి గిరిబాబు అన్నారు. గురువారం జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకంలో భాగంగా వ్యవసాయ ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మట్టి నమూనాల సేకరణ, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానాలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతులకు శాస్త్రీయ వ్యవసాయాన్ని చేరువ చేయడం, భూసారాన్ని సంరక్షించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు మాట్లాడుతూ, ప్రస్తుత సంవత్సరానికి మండలంలో మొత్తం 1705 మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్షా కేంద్రానికి పంపించాలని తెలిపారు. పరీక్షా ఫలితాల ఆధారంగా ఏ పంటలు సాగు చేయాలి, ఎంత మొత్తంలో ఎరువులు వినియో గించాలి అనే విషయాలు స్పష్టంగా తెలు స్తాయని, దీనివల్ల భూమి సారాన్ని కాపాడుతూ దిగుబడులను పెంచుకోవచ్చని వివరించారు.అలాగే ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతను గుర్తించి రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. సరైన మట్టి పరీక్షలతో ఖర్చులు తగ్గి, పంట నాణ్యత మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ డివిజన్ ఇంచార్జి జవ్వాది వెంకట్, వారి సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొని శిక్షణను విజయవంతం చేశారు.రైతు అభివృద్ధికి మట్టి పరీక్షలు కీలకం అవుతుందని ఏవో తెలిపారు.

# స్వతంత్ర నగర్ కాలనీ పేదలకు న్యాయం

## స్థానిక అసోసియేషన్లకు జీవీఎంసీ పార్కుల నిర్వహణ: గంటా



భీమునిపట్నం, మనం ప్రతినిధి: స్వతంత్ర నగర్ కాలనీలో అనేక ఏళ్లుగా నివాసాలు ఏర్పరచుకున్న పేదలకు న్యాయం చేసేలా శాశ్వత పరిష్కారాన్ని చూపిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. స్వతంత్ర నగర్ పార్కును.. దాన్ని ఆనుకున్న ప్రభుత్వ స్థలంలోని ఇళ్లను గురువారం పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2014–19 మధ్యలో తాను మంత్రిగా ఉన్నప్పుడు 30 మందికి ఇళ్ల పట్టాలిచ్చినట్టు చెప్పారని పేర్కొన్నారు. మిగిలిన వారికి కూడా ఇళ్ల పట్టాలివ్వాలని అడుగుతున్న నేపథ్యంలో సాధ్యాసాధ్యాలపై జోనల్ కమిషనర్ ను నివేదిక అందజేయాలని ఆదేశించానన్నారు. చాలా ఏళ్లుగా నివాసాలు ఏర్పరుచుకుని, కరెంట్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించామని, వారిని ఖాళీ చేయి ంచడం కూడా సాధ్యం కాదన్నారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ఆమోద యోగ్యమైన పరిష్కారం కనుగొంటామని తెలిపారు. 6 వ వార్డులోని యోగా థీమ్ పార్కును స్థానిక అసోసియేషన్ సమర్థంగా నిర్వహిస్తోందని ప్రశంసిస్తూ.. అదే బాటలో 5, 6, 7, 8 వార్డుల్లోని జీవీఎంసీ పార్కుల నిర్వహణ కూడా స్థానికంగా ఉన్న అసోసియేషన్ లకు అప్పగించనున్నట్టు

3లో

# అసరాడలో సివిల్ వివాదం పై మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ ఆధ్వర్యంలో ఇరువర్గాలకు చట్టపరమైన సూచనలు




**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 5 మనం ప్రతినిధి :** మండలంలోని అసరాడ గ్రామంలో సివిల్ తగాదాపై మండల లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి ప్రతి వారం నిర్వహించే ఈ సమావేశాన్ని తహసీల్దార్ అన్నాజీరావు ఆధ్వర్యంలో నిర్వహించగా,జీకేవీది ఎంపీడీవో,ఎస్ హెచ్ ఓ తదితర సభ్యులు పాల్గొన్నారు.ఈ వారం సమావేశంలో ఆసరాడ గ్రామానికి చెందిన దేశగిరి వీరన్న పడాల్, వివిఎస్ మల్లురాజు రాంబాబు మధ్య కొనసాగుతున్న సివిల్ వివాదాన్ని ప్రధాన అంశంగా తీసుకుని విస్తృతంగా చర్చించారు. ఇరువర్గాల వాదనలు, పత్రాలు, పరిస్థితులను సమగ్రంగా పరిశీలించిన అధికారులు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు.గ్రామంలో శాంతి భద్రతలు దెబ్బతినకుండా ఉండేందుకు పరస్పర సహకారం అవసరమని, చట్టాన్ని గౌరవిస్తూ వ్యవహరించాలని అధికారులు ఇరువర్గాలకు తెలిపారు. అవసరమైతే చట్టపరమైన మార్గాలను అనుసరించాలని సూచిస్తూ, ఎటువంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.మండలంలో ఇలాంటి సమావేశాల ద్వారా ప్రజల మధ్య తలెత్తే వివాదాలను ముందుగానే గుర్తించి పరిష్కరించడం లక్ష్యమని తహసీల్దార్ తెలిపారు. పరిపాలనపై ప్రజల విశ్వాసం పెంపొందించడంలో మండల స్థాయి సమన్వయ కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.సమావేశం అనంతరం గ్రామంలో పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యలను సమన్వయంతో పరిష్కరించేందుకు ఈ కమిటీ కృషి కొనసాగుతుందని తహసిల్దార్ అన్నాజిరావు తెలిపారు.

# ఏకలవ్య ఆదర్శ నివాస పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**చింతపల్లి మనం ప్రతినిది ఫిబ్రవరి 5 :** కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో చింతపల్లిలోని ఏకలవ్య ఆదర్శ నివాస పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతి ప్రవేశాల కోసం బాలబాలికల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ తెలిపారు.ఆన్‌లైన్ ద్వారా www.aptwgurukulam. ap.gov.in వెబ్‌సైట్‌లో ఫిబ్రవరి 28 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రవేశాల్లో బాలురకు 30 సీట్లు బాలికలకు 30 సీట్లు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు.2025–26 విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు.తల్లిదండ్రులు లేదా సంరక్షకుల వార్షిక ఆదాయం రూ.1 లక్షలోపు ఉండాలి.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 4న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.గిరిజన విద్యకు మేలుకొలుపుగా నిలుస్తున్న ఏకలవ్య ఆదర్శ నివాస పాఠశాలల్లో చేరి విద్యాభ్యాసంలో ముందడుగు వేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు.

# నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు

## మార్చి 15లోగా బోర్లు, తాగునీటి పథకాల మరమ్మతులు :ఎంపీడీవో రమణబాబు, ఆర్డబ్ల్యూఎస్ జెఈ,కళ్యాణ్



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 5 మనం ప్రతినిధి :** మండలంలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టనున్నట్లు ఎంపీడీవో రమణబాబు,ఆర్డబ్ల్యూఎస్ జెఈ కళ్యాణ్ తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తాగునీటి అత్యవసర కార్యక్రమాన్ని గురువారం నుంచి అమలు చేయడం జరిగిందనిమండల పరిధిలోని 344 గ్రామాలకు తాగునీటి సరఫరా కోసం ప్రస్తుతం 247 బోర్లు మరియు 332 తాగునీటి పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ వనరులన్నింటినీ సమగ్రంగా పరిశీలించి, పనిచేయని పథకాలు, చేతి పంపులను గుర్తించి మార్చి 15లోగా మరమ్మతులు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. అధికారులు గ్రామాల వారీగా పరిశీలనలు చేపట్టి నీటి సరఫరాలో ఎక్కడైనా అంతరాయం కలగకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పాడైన మోటార్లు, పైపులు, పంపులను వెంటనే దిద్దుబాటు చేయడంతో పాటు అవసరమైన చోట కొత్త భాగాలను అమర్చే చర్యలు కూడా చేపడుతున్నారు. వేసవి కాలంలో ఒక్క గ్రామానికీ నీటి ఎద్దడి లేకుండా ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. తాగునీటి సరఫరా ప్రజల ఆరోగ్యానికి అత్యంత కీలకమని పేర్కొన్న అధికారులు, ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలకు కోరారు. ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ అత్యవసర కార్యక్రమాన్ని వేగవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.మండలంలో ముందస్తు చర్యలు చేపట్టడం వల్ల ఈ వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# సిఐఎస్ఎఫ్ సైకిల్ యాత్రను విజయవంతం చేయండి...!

## - భీమిలి మత్స్యకారుల నాయకులు



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** తీరప్రాంతంలో ఉండే మత్స్యకారులను ఏకంచేసి తీరప్రాంత రక్షణలో భాగస్వాములను చేయాలనే సంకల్పంతో సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ ర్యాలీని విజయవంతం చేయాలని భీమిలి మత్స్యకారుల నాయకులు గంటా నూకరాజు, చురకల రమణ, మైలపల్లి షణ్ముఖరావు, సొసైటీ అధ్యక్షులు వాడమొదలు సత్యారావు, నొల్లి రమణ, కారి చిన్నారావు, గ్రామ పెద్దలు కాసరపు దుర్గారావు, కొక్కిరి కాశీదు ఒక ప్రకటనలో కోరారు. పశ్చిమబెంగాల్ బఖాళీ నుండి కేరళ కొచ్చి వరకు 3000 కిలోమీటర్లు సైకిల్ యాత్రలో భాగంగా భీమిలి విచ్చేస్తున్న యాత్రికులకు ఆహ్వానం పలికి వారికి ఘనంగా స్వాగతం పలుకుదామని అన్నారు. జనవరి 28న ప్రారంభం అయిన ఈ యాత్ర ఫిబ్రవరి 22న ముగుస్తుందని అన్నారు. అందులో భాగంగా ఈనెల 6వ తారీకు శుక్రవారం మధ్యాహ్నం 3గం.లకు భీమిలి చేరుకుంటుందని వారికి స్వాగతం పలికి ఘనంగా ఆహ్వానం పలుకుదామని విజ్ఞప్తి చేసారు. తప్పకుండా ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# లక్ష్మీపురం దేవాలయాల్లో వరుస దొంగతనాలు



**చోడవరం మనం ప్రతినిధి : ఫిబ్రవరి 05:** మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆంజనేయ స్వామి, సాయిబాబా దేవాలయాల్లో హుండీలను పగలగొట్టి, గుర్తు తెలియని ఆగంతకులు దేవుని సొమ్ము పట్టుకు పోయారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే గత కొంత కాలంగా రాత్రివేళల్లో కల్లాల్లో కోళ్ళ దొంగతనాలు జరుగుతున్నాయని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. తక్షణమే చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజుని పోలీసులు తగినచర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

# స్వతంత్ర నగర్ కాలనీ పేదలకు న్యాయం

2వ పేజి తరువాయి)

చెప్పారు. అన్ని పార్కులలోనూ విధిగా ప్రాధమిక వసతులు సమకూ ర్చాలన్నారు. జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతి రాజు, ఏసీపీ శాస్త్రి, కూటమి నాయ కులుక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, గరేగుర్నాథ్, కె.అచ్యుతరావు, చెట్టిపల్లి సన్యాసిరావు, వాండ్రాసి అప్పలరాజు, బోయి రమాదేవి, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ లడ్డు పాపం వైయస్సార్సీపీ దే



**గాజువాక. మనం న్యూస్. ఫిబ్రవరి 5 :** తిరుమల–తిరుపతి దేవస్థానం అతి పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదం గత వైస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో నెయ్యి లేని కెమికల్ నెయ్యి తో లడ్డు ప్రసాదం తయారు చేసి భక్తుల మనోభావాలు దెబ్బ తీసారని ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, పశ్చిమ నియోజకవర్గం సమన్వయ కర్త దుర్గ ప్రశాంతి ఆరోపించారు. స్థానిక మీడియాతో ఆమె మాట్లాడుతూ ఇన్ని తప్పులు చేసిన వైస్సార్సీపీ ప్రభుత్వం దేవుడు విషయం లో కూడా తప్పు చేసి మళ్ళీ ఈ తప్పు ని కప్పి పుచ్చుకోడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు అలాగే వైస్సార్సీపీ వారు నిజంగా నెయ్యి కల్తీ చేయకపోతె వైస్సార్సీపీ అధ్యక్షుడు వైస్ జగన్ మోహన్ రెడ్డి ని అలిపిరి మెట్టు వద్దకు వచ్చి ప్రమాణం చేయాలనీ ఛాలెంజ్ విసిరారు.అలాగే మీరు ఇంకా చేసిన తప్పు ఒప్పుకోకపోతే ప్రజలు తగినబుద్ది చెప్తారని పేర్కొన్నారు.ఈ మీడియా సమావేశంలో 59 వార్డ్ జనసేన పార్టీ నాయకులు పుర్రె సురేష్ , 58 వార్డ్ అధ్యక్షులు దర్మేంద్ర , 60 వ వార్డ్ అధ్యక్షులు చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 12దేశవ్యాప్త సమ్మె

## సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్





**చింతపల్లి, మనం ప్రతినిధి ఫిబ్రవరి 5:** మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సీఐటీయూ అల్లూరి జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపు నిచ్చారు. గురువారం చింతపల్లి మండలం లోని చింతపల్లి మేజర్ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్మికులు

4లో

# బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేసిన ఎంపీపీ, సర్పంచ్

## విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఆహార నాణ్యత మెరుగుపరచాలని సూచనలు

**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 5 మనం ప్రతినిధి :** మండలంలో జీకేవీది పంచాయతీ పరిధిలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ కొర్ర సుభద్ర ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందుతున్న భోజనం, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, తరగతి గదుల నిర్వహణ, హాస్టల్ సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా రోజువారి మెనూ ప్రకారంగా శుభ్రంగా వంటలు చేయాలని సిబ్బందికి సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ముఖ్యంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులపై ఉపాధ్యాయులు మరింత దృష్టి పెట్టి, అందరూ ఉత్తీర్ణులు అయ్యేలా ప్రత్యేక పాఠ్య ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. అవసరమైతే అదనపు తరగతులు నిర్వహించి విద్యార్థులకు బలమైన విద్యా పునాది కల్పించాలని తెలిపారు.తనిఖీ సందర్భంగా కొంతమంది విద్యార్థులు క్లాస్ రూములు మరియు హాస్టల్ ఒకే ప్రదేశంలో ఉండటం వల్ల చదువుకు ఆటంకం కలుగుతోందని,



విశ్రాంతికి కూడా సరైన వాతావరణం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీపీ సమస్యను పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అరికట రామాంజనేయులు, పైకాప సీనియర్ నాయకులు కృప, వెంకట్, ఇంచార్జ్ హెచ్ఎం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 12దేశవ్యాప్త సమ్మె

3వ పేజీ తరువాయి

పంచాయతీ కార్యదర్శికి సమ్మె నోటీసు అందజేశారు. అలాగే ఐటిడీఏ పరిధిలోని హార్టికల్చర్ ట్రైనింగ్ సెంటర్ (హెచ్ఎంటీసీ) లో పనిచేస్తున్న కార్మికులు సంబంధిత అధికారికి సమ్మె నోటీసు సమర్పించారు. ఈ సంద ర్భంగా బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ,కార్మికులకు సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు లేకుండా, జీతాలు పెంచాలని సమ్మె చేసే హక్కును కూడా హరించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మికుల పోరా టాలకు కళ్లెం వేసే విధంగా ఉన్నా యన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు శ్రీను, నూకరాజు, పాప య్యమ్మ, రాజులమ్మ, అలాగే హెచ్ఎంటీసీ ఐటిడీఏ కార్మికులు పట్టాల నాయుడు, రాజులమ్మ, నల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడ్డ యువతి వైద్యానికి కలిగొట్ల ఫౌండేషన్ ఆర్థిక సాయం



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** విధి నిర్వహణలో భాగంగా తీవ్రంగా గాయపడ్డ యువతి వైద్యానికి కలిగొట్ల ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించింది. భీమిలితోట వీధికి చెందిన పెదరాలైన కర్రి అనిత అనే యువతి పేపర్ కటింగ్ మెషిన్లో పనిచేస్తుండగా ప్రమాదవసాత్తు ఆమె ఎడమ చేయి మెషిన్ నందు నలిగిపోయి తీవ్ర గాయాల పాలైంది. ఆమె కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగులేని కారణం గా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 8000/- తమ ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆమె కు అందచేయడం జరిగిందని ఫౌం డేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి తెలియచేసారు.

# మీడియా మీడియా ఎక్స్ పో కోసం 'మెస్సే ఫ్రాంక్‌ఫర్ట్' మరియు 'బిజినెస్ లైవ్ ట్రేడ్ ఫేర్స్' ఎం ఓ యు

**విశాఖపట్నం మనం న్యూస్ :** మెస్సే ఫ్రాంక్‌ఫర్ట్ ట్రేడ్ ఫేర్స్ ఇండియా మరియు బిజినెస్ లైవ్ ట్రేడ్ ఫేర్స్ మధ్య కుదిరిన ఈ వ్యూహాత్మక ఒప్పందం ప్రకారం, సైన్ ఇండియా ఎక్స్పో ఇకపై మీడియా ఎక్స్పో గా రూపాంతరం చెందనుంది. ఈ మార్పుతో మీడియా ఎక్స జూశీ కొచ్చి మరియు మీడియా ఎక్స్ పో హైదరాబాద్' ప్రారంభం కానున్నాయి. అలాగే, సైన్ ఇండియా ఎక్స్పో చెన్నై ఇకపై మీడియా ఎక్స్ పో చెన్నై బ్యానర్ కింద కొనసాగుతుంది. ఈ చర్య ద్వారా మీడియా ఎక్స్‌పో తన ఉనికిని మూడు నగరాల నుండి మొత్తం ఐదు నగరాలకు: (చెన్నై, హైదరాబాద్, కొచ్చి, ముంబై, మరియు న్యూఢిల్లీ), గణనీయంగా విస్తరించుకుంది.ముంబై, న్యూఢిల్లీ మరియు చెన్నైలలో 56 విజయవంతమైన ఎడిషన్లను నిర్వహించిన మీడియా ఎక్స్‌పో, ఇప్పుడు కొచ్చి, హైదరాబాద్ మరియు చెన్నై అనే మూడు దక్షిణాది మార్కెట్లలో ప్రాథమిక ఎగ్జిబిషన్ ప్లాట్‌ఫామ్‌గా మారనుంది. ఇది చిరకాలంగా ఉన్న సైన్ ఇండియా ఎక్స్ పో స్థానాన్ని భర్తీ చేస్తుంది. ఈ చర్య ప్రాంతీయ నిశ్చితార్థాన్ని పెంచడమే కాకుండా, ఈ దక్షిణాది మార్కెట్ల అంతటా పరిశ్రమకు స్థిరమైన మరియు ఏకీకృత ప్లాట్‌ఫామ్‌లను అందిస్తుంది. ఈ ఏడాది చివరలో తమిళనాడులోని చెన్నై ట్రేడ్ సెంటర్‌లో జరగబోయే మీడియా ఎక్స్ పో చెన్నై ' తో ఈ సహకారం అమల్లోకి వస్తుంది.




సైన్ ఇండియా ఎక్స్ పో భారతదేశం అంతటా 70కి పైగా ఎడిషన్లను నిర్వహించిన ఘన చరిత్ర ఉంది. ముఖ్యంగా బెంగళూరు, చెన్నై, కొచ్చి మరియు హైదరాబాద్ వంటి దక్షిణాది మార్కెట్లలో దీనికి అత్యంత బలమైన ఉనికి ఉంది. ఈ సహకారం పరిశ్రమలోని అత్యంత గుర్తింపు పొందిన రెండు ఎగ్జిబిషన్ బ్రాండ్లను ఏకతాటిపైకి తెస్తుంది. తద్వారా పరిశ్రమ కోసం ఒక ఏకీకృత మరియు ప్రభావవంతమైన ట్రేడ్ ఫేర్ ప్లాట్‌ఫామ్‌ను సృష్టిస్తుంది.

# రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి చల్లంగి అచ్యుత్‌కు భాజపా నేతలు సన్మానం

### -పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్ష



**గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 5 మనం ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం నుండి రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శిగా నియమితులైన బిజెపి నాయకుడు చల్లంగి అచ్యుత్‌కు మండల భారతీయ జనతా పార్టీ నేతలు ఘన సన్మానం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు కాకూరు శేఖర్, ఎంపీటీసీ రిమల రాజేశ్వరి ఆధ్వర్యంలో మండల నాయకులు కలిసి ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గూడెంకొత్తవీధి మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతలు నిర్వహిస్తూ రాష్ట్ర స్థాయి పదవిని అందుకోవడం మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి, గిరిజనుల సంక్షేమం కోసం అచ్యుత్ మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే ఈ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి,స్టేట్ ట్రైకర్ డైరెక్టర్ కృష్ణారావు,రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు పాంగి రాజారావు, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోండ్ల చిరంజీవి, ఎం. లక్ష్మణరావు, లకే రాము, రిమల పాల్, లకే ప్రసాద్, కిముడు ముంది, బౌడు సతీష్ దొర, భాస్కర్, వనపాల లక్ష్మణరావు,తదితరులు పాల్గొన్నారు. నాయకులు ఐక్యంగా పనిచేస్తూ పార్టీని గ్రామ స్థాయి నుండి మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ




**ఆనందపురం మనం న్యూస్. ఫిబ్రవరి 5 :** ఆనందపురం మండలంలోని చందక రెవెన్యూ పరిధిలోని జగన్నాథపురం గ్రామ రైతులకు శుక్రవారం పట్టాదారు పాస్ పుస్తకాలను తహసీల్దార్ శ్రీనుబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా ఎవరికైనా పట్టాదారు పాస్ పుస్తకాలు అందని రైతులు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రీసర్వే ఉప తహసీల్దార్ గోవిందరావు, వైఎస్సార్ సీపీ ఆనందపురం మండల అధ్యక్షుడు బంక సత్యం, ఎంపీటీసీ విజినిగిరి అప్పల నాయుడు, వీఆర్ఓ వరలక్ష్మి , కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పాండ్రంకి అప్పల రాజు, మతి కాన నారాయణరావు గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొరవంగి నుండి తమళం వరకు తారు రోడ్డు వెంటనే నిర్మాణం చేపట్టాలి

**పెదబయలు, మనం ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా, పెదబయలు మండలం, మారుమూల ప్రాంతమైన కొరవంగి నుండి గిన్నెలకోట పంచాయితీ తమలం గ్రామం వరకు, తారు రోడ్డు నిర్మాణం, చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొండా సన్ని బాబు డిమాండ్ చేశారు. గురువారం మారుమూల ప్రాంతమైన గిన్నెలకోట పంచాయతీ కోరంగి పంచాయతీల పరిధిలో గల గ్రామాల్లో సిపిఎం బృందం పర్యటించి భాగంగా తమళం, మెట్టగూడ గ్రామస్తులతో మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో నేటికీ అభివృద్ధి నోచుకోలేదని ఈ సందర్భంగా అన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి 79 ఏళ్లు గడిచిన, రహదారి సౌకర్యాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గృహాలు, త్రాగునీరు, అంగన్వాడి బిల్డింగు, రోడ్డు సౌకర్యాలు కల్పించే దాంట్లో ప్రభుత్వం విఫలం చెందిందని, అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారాని మండిపడ్డారు. కొరవాగి నుండి మెట్టగూడ, తమలం వెళ్లే రూట్లో ప్రయాణం చేసే పాదచారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సచివాలయం మెడికల్, ఉద్యోగులు వెళ్లాలంటే నరకయాతన గురి అవుతున్నారని, గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వెళ్లాలంటే డోలీ లే శరణ్యమని అన్నారు.





ఇప్పటికైనా పాలకులు, సంబంధిత అధికారులు తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు లావరాజు, బి. సత్తిబాబు, బి. దొర, సింహాచలం తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల పొట్ట కొట్టద్దు

## కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన బివిజిఆర్ఎంఎంజి కొత్త చట్టాన్ని రద్దు చేయాలి: సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పోతురాజు



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 5, మనం న్యూస్:** ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల పొట్ట కొట్టద్దని కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన బివిజిఆర్ఎంఎంజి కొత్త చట్టాన్ని రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పోతురాజు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలంలోని సాగర పంచాయతీ బలియగుడలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రజలంతా ఐక్య ఉద్యమాల ద్వారా కాపాడుకోవాలని నిరసన కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్ బి పోతురాజు గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు లక్షల కోట్లు రుణం మాఫీ చేస్తూ పేదలపై బారాలు మోపుతుందని కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఇవ్వవలసి ఉండగా 40 శాతం నిధులు రాష్ట్రాలు మీద మోపడం దుర్మార్గం అన్నారు. పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఈ చట్టాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసి కుట్ర పన్నుతుందనీ, కేంద్ర ప్రభుత్వం భూస్వాములు పెత్తందారులు ఒత్తిళ్లకు తలొగ్గి ఈ చట్టాన్ని తుంగలో తొక్కుతుందనీ ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే పునరాలోచించి ఉపాధి హామీ పథకాన్ని చట్టబద్ధత చేసి వ్యవసాయ పనులు సమయంలో 60 రోజులు ఉపాధి పని నిలుపుదల చేయడం దుర్మార్గం అన్నారు. 200 రోజులు పని దినాలు కల్పించి రోజు కూలి 600 వరకు వేతనం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డుంబ్రిగుడ మండల నాయకులు తామర్ల సూర్యనారాయణ, పాంగి సత్యనారాయణ, బలియగుడ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పి.ఆర్. సి. బృందం పర్యటన



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 5 :** జనాభా పరిశోధనా కేంద్రం (పాప్యులేషన్ రీసెర్చ్ సెంటర్) బృందం సభ్యులు డా. రమణ యడ్ల, డా. సిహెచ్ పాధాలు జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం మూల్యాంకనంలో భాగంగా ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. అలాగే ఇక్కడ అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ మూల్యాంకన కార్యక్రమంలో జిల్లా మానసిక ఆరోగ్య బృందం నోడల్ అధికారి డాక్టర్ నిత్య ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు డాక్టర్ షేక్ భాను, డాక్టర్ షేక్ షహనాజ్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొని పి ఆర్ సి బృందానికి అవసరమైన ఏర్పాట్లు చేసి పూర్తి సహకారం అందించారు. ఈ మూల్యాంకనం ద్వారా జిల్లా స్థాయిలో మానసిక ఆరోగ్య సేవలు మరియు అనుబంధ ఆరోగ్య కార్యక్రమాల అమలును మరింత మెరుగు పరచేందుకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు లభించనున్నాయని వారు పేర్కొన్నారు.

# 8 న వైసీపీ విస్తృత స్థాయి సమావేశం



**తగరపువలస, మనం ప్రతినిధి:** జీవిఎంసీ 1, 2, 3, 4 వార్డుల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశాన్ని ఈ నెల 8 వ తేదీన నిర్వహిస్తున్నట్లు చిన్న శ్రీను కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) అధ్యక్షతన జీవిఎంసీ 2 వ వార్డు పరిధిలోని సప్తగిరి సినిమా హాల్ పక్కన ఉన్న శ్రీ శ్రీనివాస కళ్యాణమండపంలో ఉదయం 10 గంటలకు విజయనగరం జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస్ రావు (చిన్న శ్రీను) ఆధ్వర్యంలో జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్లు, రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, నియోజక వర్గ కమిటీ సభ్యులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డు స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పని సరిగా హాజరు కావాలని కోరారు.

# దారకొండ బాలుర ఆశ్రమ పాఠశాలలో అరాచకం

### -భోజనం బాగోలేదన్నారనే కోపంతో విద్యార్థులపై హెచ్ఎం దాడి

### దెబ్బలకు ఫిట్స్ వచ్చి కుప్పకూలిన విద్యార్థి

### ఇద్దరు గిరిజన బాలురు ఆసుపత్రిపాలు








**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 5 మనం ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో మరో కలవరపెట్టే ఘటన వెలుగులోకి వచ్చింది. చదువు నేర్పి భవిష్యత్తు నిర్మించాల్సిన గురువే కోపంతో గిరిజన విద్యార్థులపై దాడి చేయడంతో ఇద్దరు బాలురు ఆసుపత్రి పాలైన సంఘటన గూడెంకొత్తవీధి మండలం దారకొండ ఆశ్రమ పాఠశాలలో గురువారం చోటుచేసుకుంది. మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించి మెరుగైన చదువు, భోజనం, వసతి లభిస్తుందని తమ పిల్లలు ఉత్తములవుతారని ఆశపడుతుంటే విద్యార్థుల సంక్షేమం చూసుకోవాల్సిన ఉపాధ్యాయులే వారిపై కఠినంగా ప్రవర్తిస్తూ ఆసుపత్రిపాలు చేస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

**భోజనం గురించి అడిగితేనే ఆగ్రహం:** గురువారం మధ్యాహ్నం పాఠశాలలో భోజనం వండుతున్న సమయంలో 8, 9వ తరగతి విద్యార్థులు "సార్... మా స్కూల్లో వండుతున్న భోజనం బాగోలేదు. మెనూ సక్రమంగా అమలు అయ్యేలా చెప్పండి" అని ప్రధానోపాధ్యాయులను వినయంగా కోరారు. అయితే "నన్నే ఎదిరిస్తారా?" అంటూ ఆగ్రహం చెందిన హెచ్ఎం, గట్టిగా మాట్లాడిన ఇద్దరు విద్యార్థులను అందరి ముందూ తీవ్రంగా కొట్టినట్లు సమాచారం.

**20 నిమిషాల పాటు దాడి -ఫిట్స్‌తో కుప్పకూలిన బాలుడు**

9వ తరగతి చదువుతున్న హియల్ ప్రభుదాస్ పై హెచ్ఎం దాడి చేయడంతో అతడు దెబ్బలకు తట్టుకోలేక ఫిట్స్ వచ్చి స్కూల్ ప్రాంగణంలోనే కుప్పకూలాడు. మరో విద్యార్థి గొల్లోరి విజయ్ కుమార్ కూడా తీవ్రంగా గాయపడ్డాడు. అతనికి ఆందోళనతో ఊపిరి అందకపోవడంతో వైద్యులు అత్యవసరంగా ఆక్సిజన్ అందించారు. చింతపల్లి నుంచి నర్సీపట్నం తరలింపు గాయపడిన విద్యార్థులను ముందుగా స్థానిక ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో తల్లిదండ్రుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం తరలించారు.

# 5 లక్షలు జిల్లా పరిషత్ నిధులతో సి. సి. రోడ్డు,



**అనంతగిరి పిబ్రవరి5 మనం న్యూస్:** మండలంలో లంగు పర్తి పంచాయితీ మెట్టువలస గ్రామంలో జిల్లాపరిషత్ నిధులు రూ,5లక్షలు వెచ్చించి సీసీ రోడ్డు, అంగనవాడి భవనం నిర్మాణంలో భాగంగా గురు వారం జెడ్పిటీసి దీసారి గంగరాజు చేతులు మీదుగా భూమిపూజా చేపట్టేరు. ఈ సందర్భంగా జడ్పీటీసీ దీసరి. గంగరాజు మాట్లాడుతూ పల్లే అభివృద్దే దేశం అభివృద్ధి అని మారుమూల గ్రామాలు ప్రాంతాలు అభివృద్ధి చెందిన నాడే పరిపూర్ణ అభివృద్ధి ముందుకు సాగుతుంది. ఎన్నో ఏళ్ళ తరబడి అభివృద్ధికి అమడ దూరంలో ఉన్న గ్రామాలు ఇప్పుడిప్పుడే అభివృద్ధికి దారి తీస్తున్నాయని అన్నారు .అనంతరం మెట్టువలస గ్రామంలో వీధి రోడ్డు అంగన్వాడీ భవనం మరమ్మత్తుకు నిధులు కేటాయి ంచడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జన్ని. సన్యాసి రావుటోకురు సర్పంచ్ కిల్లో. మోస్య, లంగు పర్తి మాజీ ఎంపిటిసి చందర్ రావు,జై భారత్ నాయకుడు బి. చంటిబాబు వార్డు మెంబెర్ జన్ని. సుబ్బారావు, పీసా ఉపా ధ్యాక్షులు అప్పారావు సిపిఎం పార్టీ నాయకుడు జన్ని. భీమన్న జన్ని. లక్ష్మన్నరావు, రాజు ాంబాబు ప్రజలు పాల్గొన్నారు.

# రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు

### ల్యాండ్ టైటలింగ్ యాక్టుతో ప్రజలను భయపెట్టిన జగన్: గంటా



**పద్మనాభం, మనం ప్రతినిధి:** ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఎలాంటి తప్పుల్లేని పట్టాదార్ పాస్ పుస్తకాలను రాజముద్రతో అందజేస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలియజేశారు. పద్మనాభం మండలం పెంట గ్రామంలో గురువారం జరిగిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారం పిచ్చితో జగన్మోహన్ రెడ్డి ప్రజల పాస్ పుస్తకాల పైనా.. సర్వే రాళ్ల పైనా.. ఫోటో ముద్రించుకున్నారని విమర్శించారు. ల్యాండ్ టైటలింగ్ యాక్టు పేరుతో భయపెట్టిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ఒకపక్క సంక్షేమం.. మరో వైపు అభివృద్ధితో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందన్నారు. భీమిలి నియోజకవర్గంలోని ఇనాం భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు. దశాబ్దాలుగా ఈ భూముల్లో సాగు చేసుకుంటున్న రైతుల నుంచి భూములు స్వాధీనం చేసుకునే పరిస్థితి లేదని, మధ్యే మార్గంగా రెండు వర్గాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొంటామని వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సంగీత్ మాధుర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, ఎమ్మార్వో ఆనంద్, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, సర్పంచ్ పావని, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, కె. దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కోరాడ రమణ, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కురుమిన లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ కార్యక్రమం

## -- ముఖ్య అతిథులుగా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి





**దేవరాపల్లి మనం ప్రతినిధి:** మండల కేంద్రంలో రైవాడ అతిథి గృహం వద్ద ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ కార్యక్రమం వీర హనుమాన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో గురువారం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని మండలంలోని 566 మంది లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. పేద కుటుంబాలు జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. స్టవ్, సిలిండర్ పైపు,రెగ్యులేటర్ వంటి ఉచిత గ్యాస్ పంపిణీ చేయడం జరిగింది. సంవత్సరంనకు మూడు గ్యాస్ బండలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. అలాగే కొత్త రేషన్ కార్డులు స్మార్ట్ కార్డులు ఈ నెలలో ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

ఎగ్ కార్ట్ షాప్ ప్రారంభం: మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా బలోపేతంగా ఎదగాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ అన్నారు మండలంలో కేంద్రంలో ఐకెపి ద్వారా డ్వాక్రా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ఎగ్ కార్ట్ షాపును ఆయన గురువారం ప్రారంభించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి కె వి ఎల్ ఎన్ మూర్తి, సివిల్ సప్లై డిటి రవికుమార్ మండల తహశీల్దార్ పి లక్ష్మీదేవి, మండల టిడిపి అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు పూడి సత్య రావు,మండల ప్రధాన కార్యదర్శి దొగ్గ దేముడు నాయుడు , మండల మాజీ ప్రధాన కార్యదర్శి శరకాన సూర్యనారాయణ రైవాడ మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు, ముషిడిపల్లి మాజీ సర్పంచ్ సోమిరెడ్డి గోవింద్, సామంతుల బాలు, వెంకన్న దొర, పెదనందిపల్లి మాజీ సర్పంచ్ రామలింగస్వామి దేవరాపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గుల్లిపల్లి అర్జున, కడిమి నాగేశ్వరరావు, అల్లు శ్రీనివాస రావు అధికారులు, కూటమి నాయకులు, మహిళలు, వీర హనుమాన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోవాడ షుగర్స్ కార్మికులు, రైతులు బకాయిల చెల్లింపులకు దేశ వ్యాప్త సమ్మెలో భాగస్వామ్యం కండి

## - ఫ్యాక్టరీ గేట్ వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు పిలుపు .



చోడవరం ; మనం ప్రతినిధి ఫిబ్రవరి 05: గోవాడ సుగర్స్‌లో కార్మికులు, రైతులు బకాయిలు విడుదల చేయాలని, ఫ్యాక్టరీని ఆధునికరించాలనే డిమాండ్లపై ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ గేటు వద్ద గురువారం కార్మికులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ. ... కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్స్ ను తెచ్చిందని, 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందని దీనికి వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని తెలిపారు. దీనిలో భాగంగానే మన ప్రాంతంలో రైతాంగానికి, కార్మికులకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న షుగర్ ఫ్యాక్టరీలో క్రషింగ్ చేయకపోవడం, కార్మికులు, రైతులు బకాయిలు చెల్లించకపోవడం వంటి దీర్ఘకాలిక సమస్యలపై ఈ సమ్మెలో కార్మిక వర్గంతో భాగస్వామై పాల్గొనాలని ఆయన కోరారు. ఇప్పటికే ఫ్యాక్టరీలో రిటైర్ అయిన కార్మికులకు గ్రాడ్యూటీ బకాయిలతో సహా జీతాలు కూడా చెల్లించలేని స్థితిలో యాజమాన్యం, ప్రభుత్వం వ్యవహరిస్తుందని మరోవైపు ఫ్యాక్టరీ ఆధునిక రించాలని డిమాండ్ పై ప్రభుత్వ స్పందించడం లేదని, సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని అన్నారు. ఇటీవల 23 రోజులు నిరసన దీక్షలు చేసినను, ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకుండా తాత్సారం చేస్తుందని అన్నారు. అందుకే ఫిబ్రవరి 12న జరగబోవు సమ్మెలో ఫ్యాక్టరీ కార్మికులు కూడా భాగస్వాములై సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమిరెడ్డి వీరు నాయుడు, రైతు నాయకులు నాగిరెడ్డి సత్యనారాయణ, ఫ్యాక్టరీ కార్మికులు పాల్గొన్నారు.

# మర్రిపుట్టు సమస్యల పరిష్కారానికి కృషి

## -వైసిపి నేత మూర్తి



**ముంచంగిపుట్టు మనం ప్రతినిధి ఫిబ్రవరి 5 :** ముంచంగిపుట్టు మండలం కించాయిపుట్టు పంచాయతీ మర్రిపుట్టు గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ భర్త జెవివిఎన్ మూర్తి అన్నారు. ఆ గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గతంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లపల్లి సుభద్ర మంజూరు చేసిన సిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. గ్రామంలో కల్వర్టు, డ్రైనేజ్ నిర్మాణానికి సహకరించాలని వారంతా అభ్యర్థించారు. ఈ విషయంపై జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర తో చర్చించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కడ యువతకు వాలీబాల్ కిట్ ను అందజేశారు. గ్రామంలో ప్రతి వీధికి వెళ్లి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ పనితీరు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు ఈ సందర్భంగా చాలా మంది ఇంటి నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలియజేశారు. కొత్త పెన్షన్ల మంజూరు చేయడం లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జి. సన్యాసిరావు, చెండా పాపారావు, మధు, పీసా కమిటీ చైర్మన్.కే. జయరాం, వార్డ్ మెంబర్ కే. లైకోన్, పాంగి ప్రసాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వయం భూ కార్యసిద్ది గణపతి ఆలయంలో సామూహిక లక్ష్మి గణపతి హోమం



**చోడవరం మనం ప్రతినిధి ఫిబ్రవరి 06,** రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం స్వయం భూ కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో మాఘ బహుళ చవితి పర్వదినం పురస్క రించుకుని గురువారం భక్తులు, మహిళలు, పుర ప్రముఖుల చే సామూహికంగా లక్ష్మి గణపతి హోమం నిర్వహించారు. స్వయం భూ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి సన్నిధిలో మాఘ బహుళ చవితి సంకట హర చతుర్థి సందర్భంగా సామూహిక శ్రీలక్ష్మి గణపతి హోమం, పంచామృతా భిషేకం, నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులచే మహా గణపతికి పురుష సూక్త విధానంలో అధర్వణ శీర్షంతో ప్రత్యేక పూజలు, అనంతరం సామూ హిక లక్ష్మి గణపతి హోమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడ మంచలి వెంకట్రావు తెలియజేసారు. మాఘ బహుళ చతుర్థి విశేషమని ప్రధాన అర్చకులు తెలిపారు. ఉద్యోగ అవకాశాలు, దీర్ఘకాల కోరికలు, ఇబ్బం దులు, గ్రహ బాధలు నుండి ఉపశమనం పొంద డానికి లక్ష్మీ గణపతి హోమంలో పాల్గొనడం ఉత్తమమని వేద పండితులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు సంగీస మహేష్, సంగీస విగ్నేష్, స్వయం భు శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, ప్రధాన అర్చకులు కొడమంచలి షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్), కొడమంచిలి చలపతిరావు, పట్టణ ప్రముఖ వేద పండితులు, ఆలయ కార్యనిర్వ హణాధికారి ఎస్.వి.వి. సత్య నారాయణ మూర్తి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్య క్షుడు పసుమర్తి సాంభశివరావు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిలో 200 పని దినాలు కల్పించాలి

## రోజుకి 600 కూలి ఇవ్వాలని సిపిఎం మండల కమిటీ



ముంచంగి పుట్టు మనం ప్రతినిధి పిబ్రవరి 5: జెడ్ పి అతిధి గృహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ, నిర్వహించి తహసీల్దార్‌కి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు పి.భీమ రాజు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం మండల కార్యదర్శి కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ చేసి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలి, రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు,షరతులు లేకుండా పని కల్పించాలని కోరారు,అలాగే పీఎం జన్ మన్, జనరల్ కేటగిరీకి ఇల్లులకు ధరలకు అనుగుణంగా యూనిట్ కాస్ట్ 10 లక్షలు ఇవ్వాలని, సక్రమంగా బిల్లులు చెల్లించాలని లేనిచో మరొక ఉద్యమానికి సిద్ధం చేస్తామని హెచ్చరించారు, ఇందులో వైస్ ఎంపీపీ పి,సత్యనారాయణ,సిపిఎం నాయకులు ఎంఎం శ్రీను, కె.నర్సయ్య,ఎస్.గాసీరాం దొర,జి. నారాయణ, పి.రామదాసు,కె.శంకర్ రావు, జి.జిన్నబందు,డోంబ్రు,శ్రీను,నీలకంఠం,దేవ,పరశు రామ్, అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర వేడుకలో ఉత్తమ లైన్ మాన్ అవార్డు అందుకున్న బొడ్డు రామును అభినందించిన ఎమ్మెల్యే బండారు



**దేవరాపల్లి, మనం ప్రతినిధి:** మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలు అందించి, విధులు నిర్వహిస్తున్న సీనియర్ లైన్ మాన్ బొడ్డు రాముకు ఇటీవల గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ అవార్డు వచ్చినందున మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి బొడ్డు రామును సాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ రీతిలో ఉత్తమ సేవలందించిన వారందరికీ .సన్మానం కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ,మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల జనసేన అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు, సోమిరెడ్డి గోవింద,అల్లు శ్రీనివాస్, కర్రి దేముడు నాయుడు,విద్యుత్ సిబ్బంది నిరుజ్యోగి అవతారం, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులలో తాగునీటి కష్టాలకు చెక్

## క్రాష్ ప్రోగ్రామ్' ప్రారంభించిన ఎంపీపీ తాళపురెడ్డి వెంకట రాజారాం

**మాడుగుల, మనం ప్రతినిధి:**వేసవి కాలం ముంచుకొస్తున్న తరుణంలో మాడుగుల మండల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎంపీపీ తాళపురెడ్డి వెంకట రాజారాం అపర భగీరథుడిలా ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టారు. మండలంలో తాగునీటి ఎద్దడిని నివారించడమే ధ్యేయంగా ఆయన గురువారం లి'క్రాష్ ప్రోగ్రామ్'లిను ఘనంగా ప్రారంభించారు.యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు మండలంలోని ప్రతి గ్రామంలో నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎంపీపీ ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశారు.ప్రత్యేక వాహనం: ఈ కార్యక్రమం కోసం కేటాయించిన ప్రత్యేక వాహనం ప్రతి గ్రామాన్ని చుట్టి వస్తుంది.క్షేత్రస్థాయిలో పరిష్కారం: పాడైపోయిన బోర్లు, పైపులైన్లను గుర్తించి, అక్కడికక్కడే మరమ్మతులు నిర్వహించి నీటి సరఫరాను పునరుద్ధరిస్తారు.నిరంతర పర్యవేక్షణ: ఎంపీపీ రాజారాం స్వయంగా అధికారులతో కలిసి ఈ పనులను పర్యవేక్షిస్తూ, ఎక్కడా జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు."వేసవిలో నా మండల ప్రజలు గుక్కెడు నీటి కోసం ఇబ్బంది పడకూడదనేదే నా లక్ష్యం. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మాడుగులను నీటి సమస్య లేని మండలంగా తీర్చిదిద్దాలి.' తాళపురెడ్డి వెంకట రాజారాం, ఎంపీపీ ప్రజా ప్రతినిధుల సహకారం గ్రామాల్లో



ఉన్న నీటి సమస్యలపై సర్పంచులు, ఎంపీటీసీలు మరియు స్థానిక ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.అప్పారావు, సచివాలయ సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఎంపీపీ ముందుచూపుతో చేపట్టిన ఈ 'క్రాష్ ప్రోగ్రామ్' పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేసవి రాకముందే సమస్యలను గుర్తించి పరిష్కరిస్తుండటంతో స్థానికులు ఎంపీపీ పనితీరును కొనియాడుతున్నారు.

# వీరనారాయణం గ్రామంలో శరవేగంగా అభివృద్ధి పనులు

## - రూ. 4 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం

**మాడుగుల, మనం ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా మాడుగుల మండలంలోని వీరనారాయణం గ్రామ రూపురేఖలు మారు తున్నాయి. ప్రజల చిరకాల కోరికలను నెరవేరుస్తూ, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ఎంపీటీసీ గ్రాంట్ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు 4 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన ఈ పనులను బుధవారం గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీ సంయుక్తంగా ప్రారం భించారు .మురుగు సమస్యకు పరిష్కారం – భక్తులకు సౌకర్యం గ్రామంలో ట్రాఫిక్ ఇబ్బందులు మరియు మురుగు నీటి సమస్యను పరిష్కరించడానికి ఈ నిధులను ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేస్తున్నారు. ప్రధానంగా చేపట్టిన పనులు ఇవే:డ్రైనేజీ నిర్మాణం: గూడుపు కామేష్ ఇంటి దగ్గర నుండి సాలిపేట సిసి రోడ్డు వరకు మురుగు నీరు నిల్వ ఉండకుండా కొత్త డ్రైనేజీ కాలువను నిర్మిస్తున్నారు.కోవెల ముందు సిసి రోడ్డు: భక్తుల సౌకర్యార్థం ప్రసిద్ధ సీతారాముల కోవెల ముందు పటిష్టమైన సిసి రోడ్డును నిర్మిస్తున్నారు.మిల్క్ సెంటర్ వద్ద రోడ్డు: పాడి రైతులకు, పాల సేకరణకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా



మిల్క్ సెంటర్ ముందు కూడా సిసి రోడ్డు పనులు చేపట్టారు. నాణ్యతే ప్రామాణికం : ఈ అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. నిర్మాణాల్లో ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, నిర్ణీత కాల వ్యవధిలోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.'గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తున్నాం. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే మా మొదటి ప్రాధాన్యత."

# ఉపాధి హామీ పథకం నిర్వీర్యం కుట్రను తక్షణమే ఆపాలి

## -ఉపాధి హామీ నిధుల చెల్లింపు బాధ్యత కేంద్రమే వహించాలి -ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన గిరిజన సంఘం నాయకులు

**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 5 మనం ప్రతినిధి :** జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసే కుట్రను ప్రభుత్వాలు తక్షణమే జీకేవీధి మండల గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిపిఎం నేతలు అంపురంగి బుజ్జిబాబు,కొర్ర బాలయ్య, ముర్ల చంటిబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ఎంపీపీ బోయిన కుమారి,జీకేవీది సర్పంచ్ కొర్ర సుభద్ర,ఏ దారకొండ సర్పంచ్, కో అప్షన్ సభ్యులు షేక్ దావీద్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 200 రోజులు పని దినాలు కల్పించి 600 రోజు వారి కూలి ఇవ్వాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని ఈ పథకంలో రాష్ట్ర ప్రభుత్వంపై 40 శాతం ఆర్థిక భారం మోపడం వాస్తవ పరిస్థితుల్లో సాధ్యం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే భారీ అప్పుల్లో ఉన్న రాష్ట్రం ఉపాధి హామీ పనులకు తగిన నిధులు సమకూర్చలేదనే అనుమానాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పథకానికి సంబంధించిన పూర్తి బాధ్యతలను కేంద్ర ప్రభుత్వమే తీసుకుని 100 శాతం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పథకానికి పేరు మార్పు చేయడం పాలకుల ఏకపక్ష నిర్ణయమని విమ ర్శించారు. ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి నిర్ణయాలను పునరా లోచించాలని సూచించారు. ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో ప్రభుత్వాలకు రాజకీయంగా నష్టాన్ని కలిగిస్తాయని హెచ్చరించారు. వెంటనే ఉపాధి హామీ పనులపై స్పష్టమైన ప్రకటన చేసి కార్మికుల్లో ఉన్న అనిశ్చితిని తొలగించాలని నినాదాలు చేశారు."వి.బి.జి. రాంజీ"గా



పేరు మార్చడం వల్ల గ్రామీణ పేదలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొంటూ, పాత విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి కనీసం 200 రోజుల పని దినాలు కల్పించి, రోజుకు రూ.600 కూలి చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులు గ్రామీణ పేదల జీవనాధారమని, వాటిలో ఎలాంటి మార్పులు చేసినా ముందుగా ప్రజలతో చర్చించాలని అన్నారు.ఇదిలా ఉండగా, పీఎం జన్మన్ గృహాల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు ఇవ్వాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. బకాయిలు పెండింగ్‌లో ఉండడం వల్ల గృహ నిర్మాణాలు నిలిచిపోయి పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.సిపిఎం మండల కార్యదర్శి అధ్యక్షతన జీకేవీది ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మరియు పెద్ద ఎత్తున గిరిజనులు పాల్గొన్నారు.నిరసన అనంతరం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసి, తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో మరింత ఉద్ధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఏకగ్రీవం




**అల్లూరి జిల్లా పాడేరు మనం ప్రతినిధి ఫిబ్రవరి 5:** ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీని బుధవారం, స్థానిక గిరిజన ఉద్యో గుల భవన్‌లో ఏకగ్రీవంగా, ఎన్నుకున్నారు జిల్లా కమిటీ అధ్యక్షుడిగా మోరిమోహన్ బాబు, ప్రధాన కార్యదర్శిగా సాగెని వెంకటరమణ, కోశాధికారిగా చాప్పలి యువరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జి సింహాచలం, అసోసియేట్ ప్రెసిడెంట్ పి రాంబాబు. ఉపాధ్యక్షుడిగా పి లింగన్న, కార్యదర్శిగా పి సింహాచలం, సహాయ కార్యదర్శిగా ఒ వాసు, దేవ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జి రాజు బాబు, కార్యవర్గ సభ్యుడిగా బి భాస్కరరావు, పి ఆనందు, ఎస్ హరిబాబు, జి శ్యాంసుందర్, డి సింహాచలం, ఎస్ హరిబాబు కె ఆనందబాబు,కె రాములు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా కొండపల్లి రాంబాబు, సలహాదారునిగా మాసాడా ఈశ్వరరావు, ఎస్ కోటి బాబు,జి సతీష్ డి ధనుంజయ్, ఎస్ పరమేశ్వరులు వ్యవహరిస్తున్నారు జిల్లాలో సిపిఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని, నూతన కమిటీ కమిటీ అధ్యక్షుడిగా మోరి మోహన్ బాబు, నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని, నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్విని యోగం చేసుకుంటానని యూనియన్‌లో ఏ సమస్యలకైనా పోరాడుతానని సభాముఖంగా ఆయన తెలపడం, జరిగింది మోరి మోహన్ బాబు, ఎన్నికవ్వడం ఉద్యోగ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# అస్సలు వదిలేయం

## పవన్ కల్యాణ్ వార్నింగ్



మనం న్యూస్ అమరావతి: తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడలేదని కల్తీ పామాయిల్ మాత్రమే వాడారనిఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపిం చారు. ఇది ఈ ఒక్కరోజు ఆలోచన కాదని చాలా కాలం క్రితమే పుట్టిందని అనుమానం వ్యక్తం చేశారు. వీళ్లంతా ఏడు కొండలవాడిపై పగ బట్టారని ఆరోపించారు. తిరు మలేశుడికి ఏడు కొండలు ఎందుకు రెండు కొండలు చాలనే వాదన నుంచి వచ్చిన వాళ్లకు మన ధర్మంపై ఎలాంటి గౌరవం ఉంటుందని ప్రశ్నించారు. 2019 నుంచి 2024 వరకు దేవాలయాలపై దాడులు జరిగా యన్నారు పవన్. విగ్రహాల తలలు తీసేశారని, వస్తువులు దొంగిలించారని అన్నారు. వాటి గురించి ప్రశ్నిస్తే పిచ్చోళ్లు, ఆకతాయిలు చేశారంటూ బుకాయిం చారని తెలిపారు. వస్తువుల గురించి ప్రశ్నిస్తే పోతే ఏమైదని తిరిగి నిలదీశారని గుర్తు చేశారు. ఇలా ప్రతి సందర్భంలో వారిని వారు సమర్థించుకున్నారే తప్ప చర్యలు తీసుకోవాలనే ఆలోచన వారికి రాలేదని చెప్పారు. అలాంటిదే కల్తీ నెయ్యి విషయంలో జరిగిందని పోతుందని వివరించారు.2022లోనే వెలుగులోకి.. 2022లోనే తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడుతున్నవిషయం వెలుగులోకి వచ్చిందని పవన్ చెప్పారు. అయినా ఆ రిపోర్టును తొక్కిపెట్టి ఆ అపచారాన్ని కంటిన్యూ చేశారని మండిపడ్డారు. ఇందులో వేరే మతస్తుల ప్రమేయం లేదని పవన్ చెప్పారు. లక్షల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీ శారని అన్నారు. కల్తీపామాయిల్ తో చేసిన లడ్డూలనే అయోధ్య రాముడి ఆలయానికి కూడా పంపించారని మండిప డ్డారు. ఇప్పటి వరకు వచ్చి అన్ని రిపోర్టుల్లో లడ్డూల్లో వాడినది అసలైన నెయ్యి కాదని చెబుతున్నాయని పవన్ తెలిపారు. అయితే దాన్ని పట్టించుకోకుండా తమకు క్లీన్ చిట్ ఇచ్చేశారని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. అంతే కాకుండా తాము క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఇది ఆశ్చర్యంగా ఉందని ఎద్దేవా చేశారు. వీళ్లకు పూర్తిగా దేవుడిపై నమ్మకం లేదని, ధర్మంపైనే విశ్వాసం లేదని ఆరోపించారు. అందుకే ఇలాంటి అడ్డగోలు వాదన చేస్తున్నా రని అన్నారు. ఇందులో తాము రాజకీయాలు చేయడం లేదని పవన్ వివరించారు. రాజకీయం చేయాలనుకుంటే ఎన్నికల టైంలో ఇలాంటి అంశాలు బయటకు చెప్పేవాళ్లమని అన్నారు.కానీ వచ్చిన రెండు నెలలకే దీన్ని ఎందుకు బయట పెడతా మని ప్రశ్నించారు. గతంలో దేవాలయాలపై జరిగిన దాడుల విషయంలో కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశామే తప్ప, రాజకీయంగా వాడుకోవాలని లేదన్నారు.

**తప్పు ఒప్పుకోకుండా తప్పుడు ప్రచారం**

ఈ విషయాన్ని ఇక్కడితో వదిలిపెట్టేది లేదని పవన్ వార్నింగ్ ఇచ్చారు. ఇందులో ఉన్న వారందర్నీ దోషులుగా న్యాయస్థానం ముందు, ప్రజల ముందు నిలబెడతామన్నారు. జరిగిన తప్పునకు క్షమాపణలు చెప్పకుండా క్లీన్ చిట్ ఇచ్చారని ప్రచారం చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిష్ ఆయిల్, జంతు కొవ్వులు కలిసి అవకాశం ఉందని కూడా రిపోర్టుల్లో ఉందని తెలిపారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నామని వివరించారు. ఎంతో ఆలోచించి ఈ విషయాన్ని ప్రజల ముందు ఉంచామని పేర్కొన్నారు. ఈ విషయంలో అందరం ఒకే నిర్ణయంపై ఉన్నామని. ఈ తప్పు చేసిన వారంతా ఏడు కొండ స్వామికి క్షమాపణలు చెప్పే వరకు వదిలి పెట్టేది లేదన్నారు. భగవంతుడి ముందు వారందరూ మోకరిల్లేలా చేస్తామని స్పష్టం చేశారు.

# రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజుల్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఢిల్లీ కళింగ వైశ్య నాయకులు



టెక్కలి జనవరి 05 : మనం న్యూస్ : ఢిల్లీలో గ్లోబల్ కళింగ వైశ్య నాయకుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ బోయిన గోవిందరాజుల్ని మర్యాదపూర్వకంగా ఢిల్లీ లో నివసించే కళింగ వైశ్య నాయకులుకలిసారు.ఈ సందర్భంగా చైర్మన్ బోయిన గోవిందరాజులు మాట్లాడుతూ ఢిల్లీలోని నివసించే కళింగ వైశ్య కుల పెద్దలు మరియు నాయకులు నన్ను కలవడంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుని కళింగ కోమట్ల ఐక్యతను మరింత బలోపేతం చేసుకున్నామని అన్నారు ఓబీసీ మరియు కళింగ కోమటి వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి అర్హులకూ చేరేలా కృషి చేయాలని ఆయన సూచించారు. కళింగ కోమటి సమాజం ఐక్యతగా ముందుకు సాగితే అభివృద్ధిని ఏ శక్తి కూడా ఆపలేదని ఆయన స్పష్టం చేశారు.అలాగే, వివిధ సంఘాల ద్వారా నిర్వహిస్తున్న సామాజిక, సాంస్కృతిక మరియు సేవా కార్యక్రమాలు రోజు రోజుకూ విస్తరిస్తుండటం ఆనందకరమని తెలిపారు. కొత్త నాయకత్వం అభివృద్ధి చెందుతున్న తీరు సమాజానికి శుభ సూచకమని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్లోబల్ కళింగ వైశ్య నాయకుల ఫోరం కన్వీనర్ బోయిన అశోక్ కుమార్ , డాక్టర్ జి.పి.రావు , ఆదిలీల ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆదినారాయణ రావు గమ్, బోయిన సత్య శ్రీనివాస్ , తూముల సురేష్ , ఢిల్లీ కెవిఎస్. అధ్యక్షుడు శ్రీ కెఎస్ ఎన్ సుబుద్ధి పాల్గొన్నారు.కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# దారకొండ హైస్కూల్లో హెచ్ఎం దౌర్జన్యం

## - మెనూ పై ప్రశ్నించిన విద్యార్థులపై దాడి

### -కఠిన చర్యల కోసం గిరిజన సంఘాల డిమాండ్



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 5 మనం ప్రతినిధి :** మండలంలోని దారకొండ ప్రభుత్వ హైస్కూల్లో హెచ్ఎం దౌర్జన్యం వెలుగుచూడడంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ నాణ్యతపై ప్రశ్నించిన విద్యార్థులను హెచ్ఎం తీవ్రంగా కొట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనలో గాయపడిన కొంతమంది గిరిజన విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారని సమాచారం.ఘటన తెలిసిన వెంటనే గిరిజన సంఘాల నాయకులు పాఠశాలకు చేరుకొని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సిపిఎం మండల కార్యదర్శి, గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు, డిఎల్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మార్కురాజ్ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. “విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు ఇలా దౌర్జన్యానికి పాల్పడటం అత్యంత దారుణం. పిల్లలపై చేయి చేసుకునే ఉపాధ్యాయులకు విద్యాసంస్థల్లో స్థానం ఉండకూడదు” అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.నాయకులు స్టాక్రూమ్‌ను పరిశీలించగా పాఠశాలలో ఆహార సరుకుల పరిస్థితి ఆందోళనకరంగా కనిపించిందని తెలిపారు. సుమారు 260 మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో కేవలం రెండు కేజీల ఉల్లిపాయలు, ఐదు కేజీల కుళ్లిపోయిన అల్లం, కొద్దిపాటి కాలీఫ్లవర్, క్యాబేజీ మాత్రమే ఉండటం గమనించారని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులు, సరుకులు ఉన్నప్పటికీ విద్యార్థులకు సక్రమంగా మెనూ అమలు చేయకపోవడం వెనుక కారణాలేమిటో అధికారులు విచారణ జరపాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు మెనూ నాణ్యతపై ప్రశ్నించడం సహజమని, కానీ వారిపై శారీరకంగా దాడి చేయడం క్షమించరాని తప్పిదమని నాయకులు పేర్కొన్నారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి బాధ్యుడైన హెచ్ఎంను సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలల్లో పర్యవేక్షణను బలోపేతం చేయాలని, మధ్యాహ్న భోజన పథకం అమలుపై తరచూ తనిఖీలు నిర్వహించాలని గిరిజన సంఘాల నాయకులు సూచించారు. విద్యార్థుల భద్రత, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఈ ఘటనపై అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గిరిజన విద్యార్థుల మరణాలు ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న అరాచకాలపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పూర్తిస్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# పదో తరగతి పరీక్షలకు సమర్థవంతమైన సన్నద్ధత అవసరం

### వీఎంసీ హైస్కూల్, కె.ఎన్.ఎం. గర్ల్స్ హైస్కూళ్ల సందర్శనలో విశాఖ జిల్లా



**విశాఖపట్నం, ఫిబ్రవరి 05 మనం న్యూస్:** పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం రైల్వే న్యూ కాలనీ పరిధిలో ఉన్న జీవీఎంసీ హైస్కూల్, కె.ఎన్.ఎం. గర్ల్స్ హైస్కూళ్లను ఆయన సందర్శించి, పదో తరగతి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రోజువారీ అధ్యయన విధానం, సిలబస్ కవరేజ్, ప్రిపరేషన్ ప్లాన్, స్లిప్ టెస్టుల నిర్వహణ, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ పురోగతి గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రశ్నించారు. స్లిప్ టెస్టులు విద్యార్థుల బలాబలాలను గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడతాయని, వాటి ద్వారా లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను కచ్చితంగా అమలు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై నిరంతరం పర్యవేక్షణ ఉంచి, వ్యక్తిగత శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఈ క్రమంలో విద్యార్థులతో సంభాషించిన ఆయన రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో అధ్యయనం చేయాలని, సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. డీఈవో ఎన్. ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు ఆయన వెంట ఉన్నారు.

# ఐ ఎఫ్ ఆర్ పై క్షేత్ర స్థాయిలో చైర్మన్, మెట్రోపాలిటన్ కమిషనర్ సమీక్ష

(1వపేజి తరువాయి)

చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సూచనలతో వి ఎం ఆర్ డి ఎ పరిధిలో అన్ని పర్యాటక ప్రాంతాలని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అన్నీ చోట్ల ఎక్కడక్కడ డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసి, శుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, అదేవిధంగా టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ పచ్చదనం మరింత పెంచాలని, సందర్శకులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని, వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.అనంతరం అధికారులతో కుర్సుర సబ్మెరైన్ మ్యూజియం, సీహారియర్, యు హెచ్ 3 హెచ్ హెలికాప్టర్ మ్యూజియం, టియు -1 42 యుద్ధ విమాన మ్యూజియంల వద్ద చేపడుతున్న పనులను పరిశీలించారు. అదేవిధంగా కైలాసగిరి పై అభివృద్ధి పనులను, తెన్నేటి పార్క్ నందు పనులను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీజ్ చేసిన వాహనాలను నిబంధనలు మేరకు డిస్పోజ్ చేయాలి

(1వపేజి తరువాయి)

ఉంచాలన్నారు.స్మార్ట్ పోలీసింగుతో ప్రజలకు మెరుగైన సేవల ందించాలని, అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించు కోవాలన్నారు.పోలీసు స్టేషను పరిధిలో ఎక్కువ సిసి కెమెరాలను అమర్చాలని, గస్తీ, జాతీయ రహదారిపై పెట్రోలింగును ముమ్మరం చేయాలని, రహదారి ప్రమాదాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.చట్టాన్ని ఉల్లంఘించి నేరాలకు పాల్పడే వారిని, గంజాయి అక్రమ రవాణకు పాల్పడేవారి పట్ల, మహిళలపై దాడులకు పాల్పడే వారి పట్ల, బాలలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు.పోలీసు స్టేషనులో రికార్డులు, సిడీ ఫైల్స్ను, హిస్టరీ షీట్లు, నాన్ బెయిలబుల్ వారంట్లను జిల్లా ఎస్పీ సమీక్షించి, వాటిని తనిఖీ చేసారు.గంజాయి వినియోగించే స్థావరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, గంజాయి వినియోగించే వ్యక్తులపై చట్ట పరమైన కఠిన చర్యలు చేపట్టాలన్నారు.మహిళలు, బాలలు, సైబరు, రహదారి భద్రత పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డయల్ 100/112 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, సంఘటనా స్థలంకు వెంటనే చేరుకొని, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆదేశించారు.రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతీ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పోలీసు సిబ్బందికి కూడా హెల్మెట్ ప్రాధాన్యతను వివరించాలని, ద్విచక్ర వాహనం నడిపే టప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా చూడాలన్నారు. విజయనగరం రూరల్ పిఎస్ పరిధిలో సిసి కెమెరాలు ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, వాటిని అమర్చుకొనే విధంగా చర్యలు చేపట్టిన కానిస్టేబుళ్ళు త్రినాధ్, సునీతలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.పోలీసు స్టేషన్లలో దర్యాప్తులో ఉన్న వివిధ కేసుల కేసు డైరీలను, రికార్డులను జిల్లా ఎస్పీ పరిశీలించి, ఆయా కేసుల్లో దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని, అధికారులకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ దిశా నిర్దేశం చేశారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో జిల్లా ఎస్పీ వెంట డీఎస్పీ ఆర్.గోవిందరావు, విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మరావు, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, ఎస్ఐ అశోక్ కుమార్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# మనమిత్ర ద్వారా పోలీసు సేవలు మరింత సులభతరం

(1వపేజి తరువాయి)

వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి తెలిపారు.గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న డీఎస్పీలు, సీఐలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పీజీఆర్ఎస్, ఈ-ఆఫీస్, మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్), ఈ-సాక్ష్య పరిపాలనా అంశాలపై జిల్లా ఎస్పీ విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పరిపాలనకు సంబంధించిన అన్ని పనులు తప్పనిసరిగా ఈ-ఆఫీస్ విధానంలోనే నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు చేశారు. అలాగే పీజీఆర్ఎస్(పబ్లిక్ గ్రీవెన్స్) ద్వారా స్వీకరించే ప్రజా ఫిర్యాదులను సకాలంలో, పారదర్శకంగా పరిష్కరించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డిజిటల్ సాంకేతికతను వినియోగించి ప్రజలకు ప్రభుత్వ సేవలు ఇంటివద్ద నుంచే అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి ందన్నారు. ఈ సేవల ద్వారా ప్రజలు పోలీస్ స్టేషన్లకు వెళ్లకుండానే సులభంగా పోలీసు సేవలను పొందవచ్చని తెలిపారు. ఈ విధానంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ప్రజలు పెండింగ్ ఈ-చలాన్ వివరాలు, చెల్లింపు ప్రక్రియలను కూడా మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) ద్వారా సులభంగా తెలుసుకోవచ్చని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) ద్వారా ప్రజలు ఎఫ్ఐఆర్ కాపీ, ఎఫ్ఐఆర్ ప్రస్తుత స్థితి,**ఈ-చలాన్ వివరాలు:** వంటి పోలీసు శాఖ సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు.ఈ సేవలను పొందేందుకు ప్రజలు ముందుగా 9552300009 నంబరును తమ మొబైల్ ఫోనులో సేవ్ చేసుకొని, ఆ నంబర్‌కు “హాయ్ అని మెసేజ్ పంపితే వివిధ ప్రభుత్వ సేవల వివరాలు మొబైల్‌లోకి వస్తాయని చెప్పారు. అందులో పోలీసు శాఖ సేవలను ఎంచుకొని అవసరమైన సమాచారాన్ని ఇంటివద్ద నుంచే పొందవచ్చన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ కె.వి. రమణ, డీఎస్పీలు వివేకానంద, షేక్ సాహబాజ్ అహ్మద్, ఏవో గోపినాథ్, జిల్లా వ్యాప్తంగా ఉన్న సీఐలు ప్రత్యక్షంగా పాల్గొనగా, ఎస్సైలు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# పారదర్శకంగా 27 మద్యం బార్లకు లైసెన్సుల మంజూరు

## లాటరీ ప్రక్రియను పర్యవేక్షించిన జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి






విశాఖపట్నం, ఫిబ్రవరి 05 మనం న్యూస్: విశాఖపట్నం డివిజన్ పరిధిలోని నోటిఫైడ్ బార్ అండ్ రెస్టారెంట్లకు సంబంధించిన లైసెన్సుల ఎంపిక ప్రక్రియను సోమవారం పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించారు. లాటరీ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి స్వయంగా పర్యవేక్షించారు. డివిజన్ పరిధిలో మొత్తం 52 నోటిఫైడ్ బార్లకు గాను 27 బార్లకు దరఖాస్తులు అందాయని వాటిలో మూడు బార్లకు ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు రాగా, మిగిలిన బార్లకు సింగిల్ అప్లికెంట్లు మాత్రమే ఉన్నట్లు జాయింట్ కలెక్టర్ వెల్లడించారు. బహుల దరఖాస్తులు వచ్చిన బార్లకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడంతో పాటు, ప్రతి బార్‌కు ఆర్1, ఆర్2 రిజర్వ్ అభ్యర్థులను కూడా ఖరారు చేశామన్నారు. డ్రాలో ఎంపికైన అభ్యర్థులు రూ.18.5 లక్షల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. డిపాజిట్ చెల్లించిన వెంటనే ప్రొవిజనల్ లైసెన్స్ జారీ చేసి, తక్షణమే వ్యాపార కార్యకలాపాలకు అనుమతి ఇస్తామని స్పష్టం చేశారు. పూర్తి లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాలలో చెల్లించే వెసులుబాటు కల్పించగా, రెండు, మూడో సంవత్సరాల్లో లైసెన్స్ ఫీజుపై ఏటా 10 శాతం పెంపు ఉంటుందని పేర్కొన్నారు. లైసెన్స్ పొందిన వారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, చట్టాలకు కట్టుబడి, నిర్ణీత ప్రాంగణాల్లోనే వ్యాపారం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. విక్రయాలు, నిబంధనల అమలుపై నిశిత పర్యవేక్షణ చేపడతామని, ఉల్లంఘనలు జరిగితే కఠినమైన శాఖాపరమైన చర్యలు తప్పవని జేసీ ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ డీసీ రామచంద్రమూర్తి, సూపరింటెండెంట్ ఆర్. ప్రసాద్, ఇతర అధికారులు, ఆశావహులు పాల్గొన్నారు.

# విక్రంపురం లో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసిన ఏఎస్పీ

## ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం.ఏఎస్పీ



**పార్వతీపురం మన్యం జిల్లా మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి:** కొమరాడ మండలం,విక్రంపురం గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న సంఘటనలు నేపథ్యంలో శాంతి భద్రతలను పునరుద్ధరించేందుకు పార్వతీపురం ఏఎస్పీ మనీషా రెడ్డి , గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం, ప్రజల మధ్య సామరస్యం పెంపొందించడమే ముఖ్య ఉద్దేశ్యంగా గ్రామ ప్రజలతో కలిసి పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి శాంతియుత వాతావరణంతోనే సాధ్యమని, పరస్పర సహకారం ఉంటేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. "శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక కర్తవ్యం అన్నారు. ఇటీవల గ్రామంలో జరిగిన సంఘటనలపై చర్చించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఏఎస్పీ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడటంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీసు శాఖకు నేరుగా తెలియజేయాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా సంయమనం పాటించాలని ప్రజలను కోరారు. అపోహలు, వదంతులు నమ్మకుండా గ్రామ ప్రజలంతా ఐక్యతతో మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం రూరల్ సర్కిల్ సిఐ రంగనాథం, కొమరాడ ఎస్సై జగదీష్ నాయుడు, గ్రామ పెద్దలు ప్రజలుపాల్గోన్నారు.

# మందు కొట్టారు .10వేలు చొప్పున జరిమానా చెల్లించారు


## ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి



**పార్వతీపురం మన్యం జిల్లా మనం ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** మందు కొట్టారు బండి నడిపారు 10,000 చెల్లించారు అంటూ పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవరెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరికలు జారీ చేస్తున్న తమ హెచ్చరికను కాదని మద్యం సేవించి వాహనాలు నడిపి జరిమానాలు చెల్లిస్తున్నారని ఈ తీరు మారాలన్నారు.మద్యం సేవించి పట్టుబడితే రూ.10 వేలు జరిమానా లేదా జైలుశిక్ష న్యాయస్థానాలు విధిస్తున్నాయన్నారు. పార్వతీపురం పట్టణ,ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి, వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 08మందిని ఫిబ్రవరి 05న అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్,పార్వతీపురం వారి వద్ద హాజరుపర్చగా, ఎ.జె.ఎఫ్.సి.ఎం. మెజిస్ట్రేట్ సౌమ్య జోసెఫ్ ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ. 80వేలు జరిమానగా విధించారని జిల్లా ఎస్పీ తెలిపారు.మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. ఈ తరహా వాహనదారులను కట్టడి చేసేందుకు, ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీరోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగులో భాగంగా ప్రత్యేకంగా డ్రంకన్ డ్రైవ్‌తనిఖీలు చేపడుతూ, మద్యం సేవించి, వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నామన్నారు. జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చ రించారు. అదేవిధంగా బహిరంగంగా మద్యం సేవించి పట్టుబడ్డ వారిపై అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్,పార్వతీపురం వారు మొత్తంగా 2,400రూ. జరిమానా విధించారని పట్టణ సిఐ వెంకట రావు తెలియజేసారు.

# కన్నులపండువగా లక్ష్మీ నృసింహ స్వామి నిత్య కళ్యాణం






విశాఖపట్నం మనం ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచల గిరిపై కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో ఈరోజు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. లోక కళ్యాణార్థం దేవస్థానం ప్రతిరోజూ నిర్వహించే ఈ విశిష్ట సేవలో భక్తులు విశేషంగా పాల్గొని తరించారు.నిత్య కళ్యాణం నిమిత్తం ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజస్వామి వారిని, ఉభయ దేవేరులైన శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మండపంలో వేంచేపు చేశారు.పాంచరాత్రాగమ పద్ధతిలో అర్చక స్వాములు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం,పవిత్ర క్రతువులతో ఉత్సవాన్ని ప్రారంభించారు.సేవలో పాల్గొన్న భక్తులందరి పేరిట వారి వారి గోత్రనామాలతో వేద పండి తులు సంకల్పాన్ని పలికారు.వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య స్వామివారికి, అమ్మవార్లకు యజ్ఞోపవీత ధారణ, మహాసంకల్పం, మాంగళ్యధారణ ఘట్టాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి.కళ్యాణం పూర్తయిన అనంతరం వేద పండితులు భక్తులకు మంత్రపుష్పం, వేదాశీర్వచనం అందజేశారు. సేవలో పాల్గొన్న భక్తులకు స్వామివారి శేషవస్త్రాలను, అక్షింతలను మరియు పవిత్ర ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం వీరికి ప్రత్యేకంగా మూలమూర్తి అంతరాలయ దర్శన భాగ్యాన్ని కల్పించారు.?శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి అనుగ్రహం కోసం భక్తులు ఇటువంటి పవిత్రమైన ఆర్జిత సేవల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం అధికారులు ఈ సందర్భంగా విన్నవించారు.?సదా స్వామివారి సేవలో, కార్యనిర్వహణాధికారిణి,శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం, సింహాచలం.

# వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన

## భక్తుల గోత్రనామాలతో శాస్త్రోక్తంగా సంకల్పం



**విశాఖపట్నం మనం ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలంలో వేంచేసియున్న శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో గురువారం శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన సేవ అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగానిర్వహించబడింది.దేవస్థానం ఆర్జిత సేవల్లో భాగంగా నిర్వహించే ఈ విశిష్ట సేవలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.ఈ పవిత్ర కార్యక్రమం నిమిత్తం ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజ స్వామి వారిని ఉభయ దేవేరు లతో సహా ప్రత్యేకంగా అలం కరించిన మండపంలో శోభాయ మానంగా అధిష్ఠింపజేశారు. పాంచరాత్రాగమ శాస్త్ర పద్ధతిని అనుసరించి అర్చక స్వాములు ఈ సేవను ప్రారంభించారు. ఇందులో భాగంగా తొలుత విశ్వక్సేనారాధన, పుణ్యాహ వచనం వంటి పవిత్ర క్రతువు లను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సేవలో పాల్గొన్న భక్తులందరి పేరిట వారి వారి గోత్రనా మాలతో వేద పండితులు సం కల్పాన్ని పలికారు.వేద మంత్రో చ్చారణల మధ్య, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బంగారు పుష్పా లతో స్వామివారికి సహస్రనామ పఠనం చేస్తూ అర్చన నిర్వహి ంచారు. ఈ దృశ్యం భక్తులకు కనువిందు చేసింది.అర్చన పూర్తయిన తర్వాత వేద పండి తులు మంత్రపుష్పం, మంగళా శాసనాలు పఠించి స్వామివారికి నివేదనలు సమర్పించారు. అన ంతరం భక్తులకు వేదాశీర్వచనం అందించి, స్వామివారి శేష వస్త్రాలను మరియు పవిత్ర ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సేవలో పాల్గొన్న భక్తులకు ప్రత్యేకంగా మూలమూర్తి అంతరాలయ దర్శన భాగ్యాన్ని కల్పించారు.శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందేందుకు భక్తులు ఇటువంటి పవిత్రమైన ఆర్జిత సేవల్లో పాల్గొని తరించాలని దేవస్థానం అధికారులు ఈ సందర్భంగా కోరారు.

# సింహాచలేసుని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు



**విశాఖపట్నం మనం ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** విశాఖపట్నం ఆధ్యాత్మిక కేంద్రం, ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహగిరిపై కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని గురువారం విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తన సతీమణితో కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించు కున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు దేవస్థానం ప్రోటో కాల్ పర్యవేక్షణ అధికారి పూస పాటి సునీల్ కుమార్, జూనియర్ సహాయకులువరాహ నరసింహం స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద ఆలయ పర్య వేక్షణ అధికారి కె. వెంకటే శ్వరరావు వారికి సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి ఆలయ మర్యాదలను అనుసరించి స్వామివారి దర్శనానికి తోడ్కొని వెళ్లారు.ముందుగా ఎమ్మెల్యే దంపతులు సింహాచల క్షేత్రంలోని అత్యంత మహిమాన్వితమైన కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని, తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం గర్భాలయంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి దివ్య రూపం, క్షేత్ర ప్రాశస్త్యం గురించి వివరించారు. దర్శనా నంతరం ఆలయ మండపంలో వేద పండితులు నాదస్వర మంగళ వాయిద్యాల మధ్య, వేద మంత్రోచ్చారణలతో ఎమ్మెల్యే దంపతులకు 'వేద ఆశీర్వచనం' అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షణ అధికారి కె.వెంకటేశ్వరరావు స్వామి వారి శేష వస్త్రంతో ఎమ్మెల్యే దంప తులను ఘనంగా సత్కరించారు. స్వామివారి జ్ఞాపిక (చిత్రపటం) మరియు పవిత్ర ప్రసాదాలను వారికి అంద జేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# పాయకరావుపేటలో నియోజకవర్గంలో చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు

## ఘనంగా నిర్వహించిన హోం మంత్రి వంగలపూడి అనిత



**పాయకరావుపేట మనం న్యూస్** : నియోజకవర్గంలో ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నైతిక విలువలు) బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నియోజకవర్గంలో రెండు చోట్ల ఈ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయి. ఇటీవల విశాఖపట్నంలో చాగంటి కోటేశ్వరరావు అబ మర్యాదపూర్వకంగా కలిసిన హోం మంత్రి అనిత, పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రవచనాలు నిర్వహించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ క్రమంలోనే తొలిసారిగా పాయకరావుపేట నియోజకవర్గంలో చాగంటి వారి ప్రవచనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్. రాయవరం మండలం అడ్డరోడ్డు తిమ్మాపురం శ్రీ ఆదర్శ పాఠశాల వద్ద చాగంటి కోటేశ్వరరావు ను హోం మంత్రి అనిత ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన విద్యాదీప్తి సంస్కార స్ఫూర్తి కార్యక్రమంలో చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసంపై మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనితతో పాటు సుమారు రెండు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. చాగంటి కోటేశ్వరరావు , హోం మంత్రి అనిత కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు .పాయకరావుపేట నియోజకవర్గంలో తొలిసారిగా చాగంటి వారి ప్రవచనాలు ఏర్పాటు చేసిన సందర్భంగా నియోజకవర్గ ప్రజలు హోం మంత్రి వంగలపూడి అనితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల తరఫున చాగంటి కోటేశ్వరరావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు నేను ఎంతో అదృష్టవంతురాలినని భావిస్తున్నాను అన్నారు. విద్యార్థి లోకానికి నైతిక విలువలు అందించాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని, రాబోయే తరానికి బంగారు భవిష్యత్ అందించేందుకు పలు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారని చెప్పారు. గురువుగారి నోటి నుంచి వచ్చే ప్రతి మాట భవిష్యత్తుకు నాంది అని చెప్పారు. మంచి మనిషిగా సమాజంలో నిలబడేందుకు ఇలాంటి ప్రవచనాలు ఎంతో అవసరమని తెలిపారు.తెలుగు ప్రజలు ఉన్నంతవరకు చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు సువర్ణ అక్షరాలతో లిఖించబడతాయి" అని తెలిపారు.

**చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచన సారాంశం**

"అమ్మ కంటే గొప్పవారు ఈ లోకంలో లేరు. అమ్మలా త్యాగం చేసేవారు ఎవరూ ఉండరు. పిల్లల కోసం తల్లి అవసరమైతే ప్రాణం కూడా త్యాగం చేస్తుంది. తల్లి రుణం తీర్చుకోవడం పిల్లలకు సాధ్యం కాదు. అమ్మను మోసం చేయడం మానవత్వానికి కలంకం.మనిషి ఎదగాలంటే కష్టపడాలి. రాయి ఎన్నో ఉలి దెబ్బలు తింటేనే దేవాలయంలో విగ్రహం అవుతుంది. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు మహాత్ముల జీవిత చరిత్రలను చదవాలి. ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలి. గురువును, తండ్రిని గౌరవించడం నేర్చుకోవాలి. సమయం చాలా విలువైంది, దానిని సద్వినియోగం చేసుకోవాలి. చదవడాన్ని బరువుగా కాకుండా అదృష్టంగా భావించాలి. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి" అని హితవు పలికారు. చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచనం అనంతరం విద్యార్థులు చాగంటి గారిని పలు ప్రశ్నలు అడగగా, చాగంటి కోటేశ్వరరావు గారు విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పారు. చిన్నతనం నుండి పిల్లలకు ఆధ్యాత్మిక విలువలు ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యా సమపార్జుని ముఖ్యం అని,విద్యార్థులు బాగా చదువుకోవాలి అన్నారు. మీ కుటుంబంలో కూడా గురువుగారు సమానమే అన్నారు. జీవితాంతం మీ గురువుగారు కూడా మీ కుటుంబంలో ఒక సభ్యులే అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.



# దోషుల్ని శిక్షిస్తాం!

## ఆ బాధ్యత కూటమి సర్కారుదే

- దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకున్నారు
- అందుకే పవిత్ర లడ్డూల్లో కల్తీ నెయ్యి వాడకం
- కల్తీ జరిగిందని సీబీఐ స్పష్టంగా చెప్పింది
- ప్రతి ఒక్కరూ ఈ మహాపాపంపై చర్చించాలి
- కూటమి నేతలు ఎక్కడైనా బూతులు మాట్లాడుతున్నారా
- వైసీపీ నేతలు నోటికివచ్చినట్టు తిడుతున్నారు
- సిట్ చార్జిషీట్‌లో కల్తీపై వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదు
- జంతు కొవ్వులు లేవని ఏ నివేదికలో అయినా ఉందా
- సీఎం క్యాంపు ఆఫీసులో సీఎం చంద్రబాబు
- పవన్, మాధవ్‌తో కలిసి మీడియా సమావేశం
- అసెంబ్లీ సమావేశాల్లో ఇదే అంశంపై చర్చించే చాన్స్

**అమరావతి** మనంన్యూస్ : ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి పెను తుపాను సృష్టిస్తోంది. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో జరిగిన ఈ అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం దాఖలు చేసిన ఛార్జిషీట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. ఈ నివేదిక ఆధారంగా వైసీపీని ప్రజల ముందు దోషిగా నిలబెట్టేం చుము అధికార కూటమి ప్రభుత్వం అత్యంత పకడ్బందీగా వ్యూహాన్ని రచిస్తోంది. ఈ క్రమంలో గురువారం సీఎం చంద్ర బాబు సీఎం క్యాంపు ఆఫీసులో మీడియాతో భేటీ అయ్యారు. ఈన మావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్, బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్ ఉన్నారు.

**కూటమి నేతలతో ముఖ్యమంత్రి మంతనాలు..**సిట్ నివేదిక బయటకు వచ్చిన వేళ తదుపరి అడుగులు ఎలా వేయాలనే దానిపై సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్, బీజేపీ ఏసీ చీఫ్ మాధవ్ చర్చలు జరిపారు. కూటమి పార్టీల అగ్రనేతలంతా చర్చించి ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశం కేవలం సాధారణ చర్చలకే పరిమితం కాకుండా రాబోయే రోజుల్లో ప్రభుత్వం తీసుకోబోయే కఠిన చర్యలు ఒక యాక్షన్ ప్లాన్ ఖరారు చేయనున్నట్టు తెలుస్తోంది.

**సిట్ ఛార్జ్ షీట్ లో విస్మయక వాస్తవాలు...**సిట్ తన ఛార్జ్ షీట్ లో పొందుపరిచిన అంశాలు సామాన్య భక్తులకు సైతం విస్మయానికి గురి చేస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో తిరుమలకు సరఫరా అయిన సుమారు 60 లక్షల కిలోల నెయ్యి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేదని, అసలు అది నెయ్యే కాదని సిట్ తేల్చింది. కేవలం పామాయిల్ ఇతర రసాయనాలతో కూడిన ఒక ద్రవాన్ని నెయ్యిగా భ్రమించి సరఫరా చేశారని నివేదికలో పేర్కొన్నారు. ఈ నెయ్యి కొనుగోళ్లలో భారీ అవకతవకలు జరిగాయని, దీని వల్ల శ్రీవారి నిధులు సమారు 233 కోట్ల రూపాయల మేర దుర్వినియోగం అయ్యాయని కూటమి నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. నిబం ధనలకు విరుద్ధంగా టెండర్లు కట్టబెట్టడం **నుంచి నాణ్యత తనిఖీ** చేయకుండానే వెయ్యిని అనుమతించడం వరకు ఈ వ్యవహారం వెనుక ఉన్న అను సూత్రధారులను పట్టుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిషన్ను కూడా ఏర్పాటు చేసే యోచనలో ఉంది.

**సిట్ నివేదకలో ఉన్నది ఇదే..**ప్రస్తుతం మొత్తం వ్యవహారం జంతు కొవ్వు ప్రస్తావన చుట్టూ తిరు గుతోంది. సిట్ ఇచ్చిన నివేదికలో ఎక్కడా అంతు కొవ్వు గురించి పేర్కొనలేదని, కాబట్టి కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలన్నీ అబద్ధాలని వైసీపీ వాదిస్తోంది. అయితే ఈ వాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కల్యాణ తీవ్రంగా ఖండించారు. సింథటిక్ నెయ్యి తయారీలో జంతువుల కొవ్వు నుంచి తీసిన రసా యనాలను వినియోగించారని, దీనిని మభ్యపెట్టేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని వారు మండిపడుతున్నారు. ప్రజలను తప్పుదారి పట్టించడానికి వైసీపీ కొత్త డ్రామాలు ఆడుతోందని, శాస్త్రీయంగా ఆ నెయ్యి నాణ్యత లేదని తేలినప్పుడు, అది అపవిత్రమే అవుతుం దని కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు.

# సత్యవరంలో సప్త శక్తి సంఘం సమావేశం



**పాయకరావుపేట, ఫిబ్రవరి 5 మనం :** భారతీయ విద్యా కేంద్రం పర్యవేక్షులు కట్టా వీరబాబు ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మాసాహెబుపేట, సత్యవరం గ్రామాల్లో సప్త శక్తి సంఘం సమావేశం గ్రామ దేవత గౌరీ దేవి గుడిలో జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది మాతృమూర్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యవరం గ్రామంలో ఉన్న ఆర్మీ ఉద్యోగి తల్లి అయిన గర్లంక మణి, వికలాంగుల తల్లి అయిన వెలుగుల లక్ష్మీ, భజన గురువైన ఆదిలక్ష్మిలను శాలువాలతో సన్మానించి మెమొంటోలు ఇవ్వడం జరిగింది. నగరంలోని నగర సంకేతాలు నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యా కేంద్రం మాతాజీలు చుట్టూరి దీప్తిస్వరి, బత్తుల వెంకటలక్ష్మి,గర్లంక రేణుక, కంకిపాటి నరసవేనీ, ఆచార్యులు అంకంపేట రమణ పాల్గొన్నారు. కుటుంబ ప్రబోధనం, పర్యావరణ పరిరక్షణపైనున్న అంశాలపై మాతృమూర్తులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హనుమాన్ ధ్వజం ఇవ్వడం జరిగిందని పర్యవేక్షులు కట్టా వీరబాబు తెలిపారు.

# గోపాలపట్నం స్కూల్లో కేన్సర్ డే



**పాయకరావుపేట, ఫిబ్రవరి 5 మనం :** మండలంలోని గోపాలపట్నం మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ (ఎంపియుపి) స్కూల్లో బుధవారం కేన్సర్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులతో కలసి ఉపాధ్యాయులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి స్థానికులకు కేన్సర్ వ్యాధిపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాధానోపాధ్యాయులు పిఎన్‌వి సత్యనారాయణ, ఉపాధ్యాయులు చంద్ర శేఖర్, ఎల్లాజియమ్మ, అర్జున్, పాపారావు, భవానీ, లక్ష్మి పాల్గొన్నారు.

# రాజమండ్రిలో పెద్దపులి

## స్థానికుల్లో టెన్షన్ టెన్షన్

- పట్టుకునేందుకు పన్నెండు బృందాలు
- ఐదు రోజులైనా దొరకని వన్యమృగం
- శాటిలైట్ సిటీ.. జీడిమామిడి తోటలో సేదదీరుతున్నట్లు గుర్తింపు
- మత్తు ఇంజక్షన్ ఇచ్చి బంధిస్తామన్న అధికారులు

రాజమండ్రి, మనం న్యూస్ : రాజమండ్రి ప్రాంతంలో ఐదు రోజులుగా సంచరిస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్న పెద్ద పులినిపట్టుకునేందుకుఅటవీ అధికారులు ముమ్మ ర ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు 12 బృందాలను రంగంలోకి దింపినట్లు అటవీ అధి కారులు పేర్కొంటున్నారు. అయితే, అది రోజుకో గ్రామానికి మకాం మార్చుకుంటూ అటవీ అధికా రులకు సవాల్ విరుసుతోంది. రాజమండ్రి రూరల్ . రాజానగరం నియోజకవర్గాల్లో స్వేచ్ఛగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది. బుధవారం రాత్రికి రాజమండ్రి రూరల్ శాటిలైట్ సిటీ పరిధిలోని అంకాలమ్మతల్లి కొండ పక్కన జీడిమామిడి తోటలో పులి సేద తీరుతు న్నట్లు అధికారులు గుర్తించారు. ఎలాగైనా పులికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి బంధించి దాని సహజ ఆవాసానికి తరలిస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. పెద్దపులిని పట్టుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు అటవీ శాఖ వెల్లడించింది. ఈ ఆపరేషను స్టేట్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పి.వి.చలపతిరావు, సీసీఎఫ్ బి.ఎన్.బి బి.ఎన్.ఎన్. మూర్తి, డీఎఫ్ వో ప్రభాకరరావు, ఎస్ఆర్వో ఎస్ దావీదురాజు నాయుడు, ఎన్టీసీఏ అధికారి రాజశేఖర్, మత్తువైద్యులు డా. ఫణీంద్ర నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.రాత్రి వేళల్లో ఇళ్ల నుంచి బయటకు రావద్దు..పెద్ద పులి సంచరిస్తున్న గ్రామాల్లో పర్యటించిన స్టేట్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పి.వి.చలపతిరావు మాట్లాడుతూ.. పులి గురించి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, అయితే రాత్రి సమయాల్లో ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. పులిని పట్టుకునేందుకు 12 బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పులి రోజుకు 15 నుంచి 20 కిలో మీటర్లు ప్రయాణిస్తోందని తెలిపారు. జీడితో సేదతీరుతున్న పులికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి పట్టుకునే ప్రయత్నం చేస్తామని తెలిపారు.